ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు


EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com






సంపుటి-1 | సంచిక - 97 | సోమవారం 5 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




# బెల్టుపై చర్యలేవీ

- బెల్టు షాపులపై నామమాత్రపు చర్యలు..
- గ్రామాల్లో యదేచ్ఛగా నిర్వహణ...
- మామూళ్లతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు..
- రెండువారాల ముందు స్వయంగా సిఎం ఆదేశించినా చర్యలు కరువు..
- సిఎం చంద్రబాబు ఆదేశాలు డోంట్ కేర్...

**అమరావతి (తెలుగోడు), జనవరి 4 :**

బెల్టుషాపులపై బెల్టు తీయండి అని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిసెంబర్ 21వ తేదీ రాష్ట్రస్థాయి ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే సిఎం మాటలు వట్టిమూటలుగా మారుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏదైనా ఆదేశాలు జారీ చేస్తే వెంటనే కార్యాచరణ చేబట్టాలి. అయితే బెల్టు షాపుల విషయంలో సంబంధిత శాఖ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. బెల్టుషాపులు వుండకూడదని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించి సుమారు 15రోజులు గడుస్తున్నప్పటికీ సంబంధిత శాఖ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో మేము మంచి చేస్తున్నాం అనిపించుకునేందుకే సిఎం మీడియా సమావేశంలో చెప్పారని వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. ఒకవేళ సిఎం చంద్రబాబునాయుడు బెల్టుషాపుల తొలగింపుపై సీరియస్‌గా అధికారులకు ఆదేశించినప్పటికీ ఇంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత శాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటన్నది ప్రశ్నార్థకం. కొన్ని ప్రాంతాల్లో తూతూమంత్రంగా బెల్టు షాపులపై చర్యలకు పూనుకుంటూ ఏదో కట్టడి చేస్తున్నామని చేతులు దులుకుంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో అధికారపార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులే వెనకుండి వైన్‌షాపుల నిర్వహణ కొనసాగిస్తున్న మాట వాస్తవం. అదేవిధంగా బెల్టుషాపులు కూడా వారి అండదండలతోనే లక్షల వసూళ్లు చేసి గ్రామాల్లో అక్రమంగా కొనసాగిస్తున్నారన్న వార్తలూ లేకపోలేదు. ఈనేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు బెల్టుషాపులు తొలగించాలని ఆదేశించినప్పటికీ వైన్‌షాపుల వెనుక వున్న ప్రజాప్రతినిధులు, (మిగతా 2లో)

## నేడు భోగాపురంలో విమానాలు

# నాటి మా కృషితోనే



- భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి విమానం ల్యాండింగ్..
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇదొక మైలు రాయి..
- ఆనాడు భూసేకరణకు రూ 960 కోట్లు ఖర్చు..
- మాజీ సిఎం వైయస్ జగన్...

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 4 :**

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం లాండ్ అయింది. భోగాపురం విమానా శ్రయాన్ని అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినట్లు జీఎంఆర్ సంస్థ వెల్లడించింది. ఇక భోగాపురం ఎయిర్‌పోర్టును జూన్ 26వ తేదీన ప్రారంభించనున్నారు. తొలి విమానం లాండ్ అవ్వటం పైన మాజీ సీఎం జగన్ స్పందించారు. కీలక అంశాలను ప్రస్తావించారు. అభినందనలు తెలిపారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండ్ అయ్యింది. వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఢిల్లీ నుంచి భోగాపురం వచ్చింది. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయ వంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విమానాశ్రయం అందు బాటులోకి వస్తే విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ప్రధాన (మిగతా 2లో)

## తిరుమలకు వచ్చే

# భక్తులకు మరిన్ని సేవలు



**తిరుమల (తెలుగోడు), జనవరి 4 :**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వారాంతపు సెలవులు.. వైకుంఠ ద్వార దర్శనాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు తరలి వస్తున్నారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇదే సమయంలో భక్తుల సేవలను మరింతగా విస్తరించేందుకు.. పకడ్బందీగా నిర్వహించేందుకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. క్యూ లైన్ల నుంచి ఆలయ ప్రాశస్త్యం వరకు భక్తులకు పూర్తి సమాచారం అందంచేలా తాజాగా కొత్త కార్యాచరణ ఖరారు చేసింది. టిటిడి స్థానిక, అనుబంధ ఆలయాల ప్రాశస్త్యాన్ని భక్తులకు అందించేందుకు వర్చువల్ రియాలిటీ సహకారం తీసుకోవాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు సూచించారు. టిటిడి స్థానిక, అనుబంధ ఆలయాల ప్రాశస్త్యం, శిల్ప సౌందర్యం తదితర ప్రధాన అంశాలను భక్తులకు చేరవేసేందుకు అవసరమైతే ఆగుమెంటెడ్ రియాలిటీ టెక్నాలజీ సాయం తీసుకుని, ఇందుకోసం ప్రత్యేక యాప్ ను రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఆలయాల శిల్పాలు, చిత్రాలను భక్తులు సెల్ ఫోన్ తో స్కాన్ చేసినట్లు అయితే సంబంధిత పౌరాణిక, చారిత్రక ప్రాశస్త్యాన్ని తెలియజేసేలా (మిగతా 2లో)

## జూన్ లో భోగాపురం నుంచి

# వాణిజ్య విమాన సర్వీసులు

- భోగాపురంలో తొలి విమానం ల్యాండ్ కావడం చరిత్రలో కీలకం..
- ఏపీ విమానయాన రంగంలో మరో చారిత్రాత్మక ఘట్టం..
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత ఊతం..
- సహకరించిన ప్రధానికి చంద్రబాబు కృతజ్ఞతలు..



**అమరావతి (తెలుగోడు), జనవరి 4 :**

భోగాపురంలో తొలి విమానం ల్యాండ్ కావడం ఎయిర్‌పోర్ట్ చరిత్రలో కీలక మైలురాయి అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఆదివారం భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై సీఎం చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఏపీ విమానయాన రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం నమోదైందన్నారు. వ్యాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రాంతీయ అనుసంధానం (కనెక్టివిటీ) బలోపేతం అవుతుందని.. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి భారీగా ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు మద్దతు అందించిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ప్రజల సేవలకు విమానాశ్రయం సిద్ధమవుతోందని చెప్పారు. ఈ ఏడాది జూన్ నుంచి ఈ ఎయిర్ పోర్ట్ ద్వారా వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం (మిగతా 2లో)

## రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు

# నోరు విప్పాలి

### కాంగ్రెస్‌లోకి పంపింది చంద్రబాబే

### మాజీ మంత్రి అంబటిరాంబాబు



**గుంటూరు (తెలుగోడు), జనవరి 4 :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలే అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ను చంద్రబాబే కాంగ్రెస్ పార్టీలోకి పంపారని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఃరాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్పై చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కుట్రపన్నారు. సీమ ఎత్తిపోతల పథకంపై చేసిన వ్యాఖ్యలను ఎల్లో మీడియా దాయడానికి ప్రయత్నం (మిగతా 2లో)

# రేవంత్ వ్యాఖ్యలు అబద్ధం

- రాయలసీమ లిఫ్ట్ పనులపై తెలంగాణ సిఎం కీలక వ్యాఖ్యలు..
- లిఫ్ట్ పనులను తనపై గౌరవంతోనే ఆపారు..
- రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం అంటూ ఏపి ప్రభుత్వం మండిపాటు..
- అనుమతులు లేని కారణంగానే పనులు నిలిపివేత..ఏపి ప్రభుత్వం..



**అమరావతి (తెలుగోడు), జనవరి 4 :**

తెలంగాణ సీఎం రేవంత్ వ్యాఖ్యల పైన ఏపీ ప్రభుత్వం ఘాటుగా స్పందించింది. రాయలసీమ లిఫ్ట్ పనుల పైన తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. తమ విన్నపం మేరకు ఏపీ సీఎం చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపివేశారని రేవంత్ చెప్పుకొచ్చారు. తన పైన గౌరవంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కాగా, ఈ ప్రకటన పైన ఏపీ ప్రభుత్వం స్పందించింది. రేవంత్ వ్యాఖ్యలను తప్పుపడుతోంది. స్పష్టత ఇచ్చేందుకు సిద్దమైంది. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ చేసిన ప్రకటన పైన ఏపీ ప్రభుత్వం స్పందించింది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ చేసిన స్టేట్ మెంట్ పైన ఏపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఎపి ప్రభుత్వం తప్పు బట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపివేశారని రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం గా పేర్కొంది. జగన్ హయాంలో ఎటువంటి (మిగతా 2లో)

# సంక్రాంతికి నగదు గిఫ్ట్

- ఓటర్లను ఆకట్టుకునే పనిలో తమిళనాడు ప్రభుత్వం..
- రూ 3వేల నగదుతో నిత్యావసరాలు అందించే దిశగా తీర్మానం..
- ఈ పొంగల్‌కు రూ 248 కోట్ల కానుకలు ఇచ్చేందుకు మంత్రివర్గం ఖరారు..
- రాష్ట్రవ్యాప్తంగా అందజేసే దిశగా స్టాలిన్ ప్రభుత్వం చర్యలు..
- 2021లోనూ ఇలానే గిఫ్టులిచ్చి అధికారంలోకి వచ్చిన డీఎంకే..




**చెన్నై (తెలుగోడు), జనవరి 4 :**

ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోబోతున్న తమిళనాడులో అధికార డీఎంకే ఓటర్లకు తాయిలాలు అందించేందుకు సంక్రాంతి పండుగను సద్వినియోగం చేసుకుంటోంది. ప్రతిపక్ష ఏఐఏడీఎంకేతో పాటు తమిళగ వెట్రి కజగం పూర్తి స్థాయి ఎన్నికల సంగ్రామానికి దిగబోతోంది. ఫలితంగా త్రిముఖ పోటీ నెలకొంది. టీవీకే తరపున ప్రముఖ నటుడు దళపతి విజయ్.. తమిళనాడు ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఈ ఎన్నికల బరిలోకి దిగనున్నారు. ఈ విషయాన్ని టీవీకే ఇదివరకే అధికారికంగా ప్రకటించింది. .దీంతో ఈ ఎన్నికలను డీఎంకే ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకోవడానికి తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టింది. తాజాగా సంక్రాంతి పండుగ కానుకలను ఇవ్వాలని డీఎంకే ప్రభుత్వం (మిగతా 2లో)

## ఆరోజు పదిగంటలకు పైగా

# శ్రీవారి ఆలయం మూసివేత



**తిరుమల (తెలుగోడు), జనవరి 4 :**

శ్రీవారి భక్తులకు టీటీడీ కీలక అప్డేట్ ఇచ్చింది. మార్చి 3వ తేదీన దాదాపు పది గంటల పాటు శ్రీవారి ఆలయం మూసివేయనున్నట్లు వెల్లడించింది. సేవలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. టీటీడీ భక్తులకు కీలక సమాచారం ఇచ్చింది. మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూసివేత పైన ప్రకటన చేసింది. చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వం స్వామివారి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నారు. మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు (మిగతా 2లో)

# బెల్టుపై చర్యలేవీ

(మొదటి పేజీ (తరువాయి)

నాయకుల కారణంగా సంబంధిత శాఖ అధికారులు మామూళ్లు పుచ్చుకుంటూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రెండు వారాల క్రితం ఎక్సైజ్‌శాఖతో సమీక్ష నిర్వహించి బెల్టుషాపులను తొలగించి, నాణ్యమైన మద్యం అందజేస్తూ ప్రజల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత తమపై వుందని ప్రకటించారు. ఈనేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు బెల్టుషాపుల పీడ విరగడవుతుందిలే అని ఆనందించారు. అదేవిధంగా బెల్టు షాపుల ముసుగులో కల్తీ మద్యం అమ్మకాలు కూడా కొనసాగుతూ తమ ఇళ్లల్లోని మద్యప్రియుల ఆరోగ్యం కూడా బాగుపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. అయితే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా బెల్టుషాపుల నిర్వహణ యథాతథంగా కొనసాగుతోంది. కొన్ని గ్రామాల్లో అయితే బెల్టు షాపుల నిర్వాహకులే స్వయంగా డోర్ డెలివరీలు కూడా కొనసాగిస్తున్నారు. అత్యధికంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మద్యం షాపులను నిర్వహిస్తున్నవారే బెల్టుషాపుల నిర్వహణకు ఊతమిస్తూ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న అపవాదు లేకపోలేదు. ఈవిషయంలో సంబంధిత శాఖ అధికారుల అండదండలు కూడా వుండటం విశేషం. బెల్టుషాపుల నిర్వహణను అడ్డుకుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధుల నుంచే తమకు ఫోన్లు వచ్చి చూసీ చూడనట్లు వ్యవహరించాలన్న ఒత్తిడి అధికమవుతోందని సంబంధిత శాఖ అధికారులు కొందరు చెప్తున్నారు. దీన్నిబట్టి చూస్తే నాణ్యమైన మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ బెల్టు షాపుల నిర్వహణను అడ్డుకుంటే ఎంతోకొంత ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చన్న రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడి సంకల్పం బూడిదలో పోసిన పన్నీరులా మారుతోంది. దానికి తోడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులకు ప్రభుత్వంపై విమర్శలు కురిపించేందుకు బెల్టుషాపుల ద్వారా అక్రమ మద్యం అమ్మకాలు కీలక ఆయుధంగా దొరికింది. గంజాయి, ఇతర కీలక మత్తుపదార్థాల వినియోగం, అమ్మకాలపై పలు కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వాటి అమ్మకాలను కొనసాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలకు పూనుకుంటున్నారు. ఈనేపథ్యంలో వాటితోపాటు బెల్టుషాపుల ద్వారా అక్రమ మద్యం, కల్తీ మద్యం అమ్మకాలను కూడా అడ్డుకట్ట వేస్తేనే ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి మరింత బలం చేకూరే అవకాశాలున్నాయని కొందరు టీడీపీ ప్రధాన నాయకులే అభిప్రాయపడుతున్నారు. బెల్టు షాపుల నిర్వహణపై చర్యలు కేవలం ప్రకటనలు మాత్రమేనా.. వాటిపై శాఖాపరంగా బెల్టు ఝుళిపిస్తారా వేచి చూడాల్సిందే..

# సంక్రాంతికి నగదు గిఫ్ట్

(మొదటి పేజీ (తరువాయి)

నిర్ణయించింది. దీనిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ త్వరలోనే ఓ ప్రకటన చేయనున్నారు. సంక్రాంతి గిఫ్ట్ హ్యాంపర్ తో పాటు 3,000 రూపాయల నగదు సహాయాన్ని కూడా అందించడానికి ఏర్పాట్లు చేపట్టింది.ఈ పొంగల్ కు 248 కోట్ల రూపాయలతో కానుకలను ఇదివరకే ఖరారు చేసింది మంత్రివర్గం. ఇందులో కిలో చొప్పు బియ్యం, చక్కెర, ఒక చెరకు గడను ఇవ్వాలని తీర్మానించింది. వీటిని రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల ద్వారా తెల్లరేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తారు. 3,000 రూపాయల గిఫ్ట్ హ్యాంపర్ లేదా నగదు బహుమతిని ఇవ్వడంపై అప్పట్లో నిర్ణయం తీసుకోలేదు. దీనిపై కొంత గందరగోళం నెలకొన్నప్పటికీ.. ఇప్పుడు తెర పడింది. 2021లో అప్పటి ఏఐఏడీఎంకే ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పొంగల్ బహుమతి ప్యాకేజీతో పాటు 2,500 రూపాయల నగదును అందించింది. ఆ మరుసటి సంవత్సరమే అధికారంలోకి వచ్చిన డీఎంకే కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగించింది. 2022, 2023, 2024 లో 1,000 .రూపాయల నగదును కలిపి సంక్రాంతి ప్యాకేజీని పంపిణీ చేసింది. 2025లో దీనికి బ్రేక్ పడింది. నగదు లేకుండా సంక్రాంతి కానుకలను మాత్రమే పంపిణీ చేయడంతో లబ్ధిదారులు నిరాశ చెందారు.దీంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఎన్నికల ఏడాది కూడా కావడంతో సంక్రాంతి నగదు పంపిణీని పునరుద్ధరించాలని నిర్ణయించింది. గత ఏడాది మొత్తాన్ని కూడా కలిపి 3,000 రూపాయలను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పొంగల్ బహుమతి ప్యాకేజీతో పాటు 3,000 రూపాయల నగదు పంపిణీ జనవరి 8వ తేదీన ప్రారంభం కానుంది. పంపిణీ సాఫీగా సాగడానికి ముందే లబ్ధిదారులకు టోకెన్లు అందజేస్తారు.ఈ పథకం తమిళనాడులోని అన్ని రేషన్ దుకాణాల ద్వారా రైస్ కార్డ్ హోల్డర్లతో పాటు ఇతర అర్హతగల రేషన్ కార్డ్ వర్గాలకు వర్తిస్తుంది. రద్దీ నివారణకు ప్రతి అవుట్‌లెట్‌లో రోజుకు సుమారు 400 మంది రేషన్ కార్డుదారులకు ప్రయోజనాలు పంపిణీ చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 14 నాటికి ప్యాకేజీలు, రూ.3,000 నగదు సహాయ పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# అమరావతి రైతులకు గుడ్ న్యూస్



**అమరావతి (తెలుగోడు ), జనవరి 4 :**
రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. రాజధాని కోసం రెండో విడత భూ సమీకరణ కొనసాగుతోంది. రైతులకు ఇచ్చిన హామీల అమలు దిశగా కార్యాచరణ ప్రభుత్వం వేగవంతం చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ వీటి పైన చర్చించి పరిష్కారం దిశగా కసరత్తు చేస్తోంది. కాగా, తాజాగా రైతులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం వారికి తీపి కబురు అందించింది. నిర్మాణాల వేగవంతం పైనా నిర్ణయం తీసుకుంది.భూ సమీకరణకు సహకరించిన ప్రతీ రైతుకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ నెరువేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అమరావతి సమీప గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నా మని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ పనులు సుమారు రూ.900కోట్లతో ప్రారంభించినట్లు చెప్పుకొచ్చారు. రాజధానితో పాటుగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆరు నెలల్లోగా అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. అదే విధంగా భూములు తీసుకునే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. వీటి విషయంలో ఎవరికీ సందేహాలు అవసరం లేదని స్పష్టం చేసారు. గ్రామాల అభివృద్ధిపై గ్రామస్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ.. గ్రామాల్లో కోట్లాది రూపాయలతో తమ ప్రభుత్వం మౌలిక వసతుల పనులు చేపడుతోందని వెల్లడించారు.గ్రామస్థులు ప్రస్తావించిన అంశాలతో పాటుగా కోరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్కొక్క గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తున్నామో మంత్రి నారాయణ వివరిస్తున్నారు. ప్రస్తుతం 29 గ్రామాల రైతులకు ఇస్తున్న వార్షిక కౌలును తమకు పెంచి ఇవ్వాలని, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని భూములిచ్చిన రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాజధానిపై పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్యాకేజీ పెంచాలని రైతులు మంత్రికి విన్నవించారు. వీటి పైన ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి చెప్పారు. అదే విధంగా గతంలో రైతులకు ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా పరిష్కరిస్తామని, 29 గ్రామాలతో పాటు సమానంగా మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# ట్రంప్ నిజస్వరూపం బట్టబయలు

**వాషింగ్టన్ (తెలుగోడు ), జనవరి 4 :**
వెనిజులాలో అమెరికా చేపట్టిన సైనిక చర్య ప్రపంచ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. రాజధాని కరాకస్‌పై దాడి అనంతరం ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్టు చేసి న్యూయార్క్‌కు తరలించారు. ఃఆపరేషన్ అబ్‌సొల్యూట్ రిసాల్వ్ఃగా దీనికి పేరు పెట్టింది అమెరికా. వెనెజులా ప్రస్తుతానికి తమ నియంత్రణలో ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. త్వరలోనే కొత్త అధ్యక్షుడిని నియమిస్తామనీ పేర్కొన్నారు.వెనిజులాపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యలను అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తప్పుపట్టారు. ఈ దాడులు అక్రమం, అవివేకమైనవిగా ఆమె అభివర్ణించారు. ముమ్మందు-ఇవి అత్యంత ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యలు అమెరికాకు భద్రతను గానీ, బలాన్ని గానీ చేకూర్చబోవని, పైగా తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయని కమలా హ్యారిస్ హెచ్చరించారు.వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను క్రూరమైన నియంతగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం, ఆయనను నిర్బంధించడానికి ఆ దేశంపై వైమానిక దాడులకు దిగడాన్ని వ్యతిరేకించారు. ఈ దాడులు గానీ, డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన సైనిక చర్యగానీ ఎంత మాత్రం



సహేతుకమైనవి, సమర్థనీయమైనవి కావని అన్నారు. ఈ వ్యవహారం మొత్తంపైనా ఆమె స్పందించారు. ఎక్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ దుందుడుకు చర్యలు అమెరికాను సురక్షితంగా, బలంగా, ఆర్థికంగా స్థిరంగా ఉంచలేవని, పైగా ప్రాంతీయ అస్థిరతకు దారితీస్తాయని తేల్చి చెప్పారు. జాతీయ భద్రత అంశాన్ని కారణంగా చూపుతూ వెనిజులాలో లభించే ముడి చమురుపై డొనాల్డ్ ట్రంప్ కన్నేశారని, వాటిని దోచుకోవడానికి ఆ దేశంపై దాడులకు పాల్పడినట్లు భావించాల్సి వస్తోందని కమలా హ్యారిస్ వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాల కంటే, సహజ వనరులు, అహంకారపూరిత ధోరణితో దాడులకు ప్రేరేపించాయని హారిస్ పేర్కొన్నారు.

# భక్తులకు మరిన్ని సేవలు



(మొదటి పేజీ (తరువాయి)

నూతన టెక్నాలజీతో అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా, తిరుమల శ్రీవారి ఆలయం కైంకర్యాలను ఎస్వీబీసీ ఛానల్ లో అందిస్తున్న తరహాలో భక్తులకు అందించేందుకు అవసరమైతే ఎస్వీబీసీ ఆధ్వర్యంలో మరో ఛానల్ తీసుకువచ్చే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. కాగా, టిటిడి అనుబంధ, స్థానిక ఆలయాలలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు తరచుగా ఆలయాలను సందర్శించి ఆలయాల అభివృద్ధి పనులపై నివేదికలు రూపొందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆలయానికి జనరల్ అకౌంట్, అన్నదానం కోసం మరో అకౌంట్ తెరిపించి సదరు రెండు అకౌంట్లను ప్రత్యేక అధికారులు పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే అన్నప్రసాదాల కోసం ఉన్న అకౌంట్లను కొనసాగించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, సిసిటివీలు, సెక్యూరిటీ, రవాణా, ట్రాఫిక్ తదితర అంశాలపై టిటిడి సివిఎస్వోతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆలయాలలో సరైన సమయానికి కైంకర్యాలు, వాహన సేవలకు సంబంధించి, ప్రధాన ఉత్సవాల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళికలు, భక్తులకు వైద్యసేవలు, శ్రీవారి సేవకుల సేవలు, పుష్కరిణిని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు, బడ్జెట్, వ్యర్థాల నిర్వాహణ, మరుగుదొడ్లు తదితర అంశాలపై ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# వెనిజులాకు అండగా ఎలాన్‌మస్క్

## ట్రంప్‌కు భారీ షాక్

**వాషింగ్టన్ (తెలుగోడు ), జనవరి 4 :**
అమెరికా సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో వెనిజులా విలవిల్లాడిన విషయం తెలిసిందే. వెనిజులా రాజధాని కరాకస్?పరిసర ప్రాంతాల్లోని ఏడు చోట్ల భారీ పేలుళ్లు జరిపింది. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఫ్లోర్స్ ను కస్టడీలోకి తీసుకుంది అమెరికా సైన్యం. అమెరికాకు చెందిన డెల్టా ఫోర్స్ ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ క్రమంలో అమెరికా భీకర దాడులతో వెనిజులా అట్టుడికిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రవాణా అస్తవ్యస్తం అయింది. భయాందోళనతో ప్రజలు వీధుల్లో గడుపుతున్నారు. అయితే ఇబ్బందుల్లో ఉన్న వెనిజులా ప్రజలకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ గుడ్ న్యూస్ చెప్పారు. వెనిజులా ప్రజలకు ఉచితంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించనున్నట్లు వెల్లడించారు. వెనిజులాలో ఫిబ్రవరి 3 నుంచి ఉచితంగా ప్రజలకు ఇంటర్నెట్ సేవలను అందించనున్నట్లు ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ఇంటర్నెట్ ప్రొవైడర్ సంస్థ పేర్కొంది.ప్రస్తుతం వెనిజులాలో సంక్షభం నడుస్తున్న నేపథ్యంలో ఈ సమయంలో ప్రజలకు మద్దతుగా నిలిచి వారి ఇబ్బందులను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ నిర్ణయానికి సంబంధించిన వివరాలను ఎలాన్ మస్క్ తన ఎక్స్ ఖాతా



ద్వారా పంచుకున్నారు. వెనిజులా ప్రజలకు సాయం చేసేందుకు తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు మస్క్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 3 నుంచి వెనిజులాలో స్టార్ లింక్ ఉచిత ఇంటర్నెట్ సేవలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. జనవరి 3 న వెనిజులాపై అమెరికా సైన్యం ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్ చేపట్టిన విషయం తెలిసిందే. అమెరికా వైమానిక దళాలు వెనిజులా రాజధాని కరాకస్ లోని ఏడు ప్రాంతాల్లో దాడులు చేపట్టాయి. ఉత్తర వెనిజులాలోని మిలిటరీ ప్రాంతాలే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఫ్లోర్స్ ను కస్టడీలోకి తీసుకుంది అమెరికా సైన్యం. అక్కడి నుంచి న్యూ యార్క్ కు తరలించింది.

# చంద్రబాబు దూరదృష్టికి ప్రతిరూపం

## భోగాపురం ఎయిర్‌పోర్టుపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



**విజయనగరం (తెలుగోడు ), జనవరి 4 :**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం దిగింది. ఇవాళ(ఆదివారం) ఉదయం10:15 గంటలకు తొలి బిజినెస్ ఫ్లైట్ ల్యాండింగ్ అయింది. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు చేరుకున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో 300 విమానాలు దిగే సదుపాయం కల్పించింది. తొలి దశ నిర్మాణ పనులకు రూ.4,592 కోట్ల వ్యయం అయింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టికి ప్రతి రూపం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయమని వ్యాఖ్యానించారు. ఈ రోజు ఉద్విగ్నభరితమైన క్షణాలను అనుభవించానని తెలిపారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మీరు చేరుకున్నారనే మాట విమానంలో వినిపించే సరికి ఎంతో పులకించిపోయానని పేర్కొన్నారు. 96 శాతం విమానాశ్రయ పనులు పూర్తి అయ్యయని తెలియచేయటానికి ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు రామ్మోహన్ నాయుడు.విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పనులు పూర్తి అయ్యాయని చెప్పటం కోసమే ఈ రోజు టెస్ట్ ఫ్లైట్ డ్రైవ్ జరిగిందని వెల్లడించారు. జీఎంఆర్, మాన్సాస్ ఏరోస్పేస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ఈ అంతర్జాతీయ విమానాశ్రయంలో గేమ్ ఛేంజర్ కాబోతున్నాయని వివరించారు. ఏరోస్పేస్ ఎడ్యుసిటీతో అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నాటికి జాతికి అంకితం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

# సిఎం చంద్రబాబు స్పందించాలి

**విజయవాడ (తెలుగోడు ), జనవరి 4 :**
రేవంత్రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో చేసిన ప్రకటనపై సీఎం చంద్రబాబు స్పందించాలని సీపీఎం డిమాండ్ చేసింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చంద్రబాబుతో మాట్లాడి తాను నిలిపివేయించినట్లు రేవంత్ ప్రకటన ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. కర్నూలు జిల్లా సంగమేశ్వరం వద్ద నిర్మిస్తున్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 40 టీఎంసీల నీరు రాయలసీమకు అందిస్తామని చంద్రబాబు ప్రజలను భ్రమపెడుతూ వచ్చారు. పథకాన్ని ఆపేయడానికి సీఎం అంగీకరించినట్లు రేవంత్రెడ్డి చేసిన ప్రకటన అసలు నిజాలను బయటపెట్టిందిc అని శ్రీనివాసరావు పేర్కొన్నారు. “అదే నిజమైతే అది మన రాష్ట్రానికి తీరని అన్యాయం చేసినవారు అవుతారు. నిగూఢ ఒప్పందాలు రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తాయి. సీఎం చంద్రబాబు వాస్తవాలను వెల్లడించాలి. చీకటి ఒప్పందాలను దాచి పెట్టుకోవడానికే ఇరిగేషన్పై ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ నీటిపారుదల ప్రాజెక్టులు ప్రారంభించాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా సాగించడం ద్వారా రేవంత్రెడ్డి ప్రకటనకు సమాధానం ఇవ్వాలిc అని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# నాటి మా కృషితోనే

(మొదటి పేజీ (తరువాయి)

ఆర్థిక కేంద్రంగా మారనుంది. కాగా, తొలి విమానం లాండ్ కావటం పైన మాజీ సీఎం జగన్ స్పందించారు. కీలక అంశాలను ప్రస్తావిస్తూ తమ కృషిని వివరించారు. ఈ మేరకు చేసిన ట్వీట్ లో విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలివిమానం ల్యాండింగ్ కావడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఒకమైలురాయి అన్నారు. లక్ష్యాన్ని సాధించే దిశగా కీలక అడుగు పడింది అని పేర్కొన్నారు. దీనికి కొనసాగింపుగా ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన వారికి నా హృదయపూర్వక అభినందనలన్నారు. మా పాలనా కాలంలో వేగవంతమైన అనుమతులు సాధించడమే కాదు, ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారి పునరావాసం కోసం, భూసేకరణ కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది వేశామన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయ్యింది. ఆ రోజు మేం చేసిన కృషి ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకునేందుకు ముఖ్య కారణంగా నిలిచిందన్నారు. అలాగే, విశాఖపట్నం పోర్టును భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే భోగాపురం ఎయిర్‌పోర్ట్ బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్ట్‌కు 2023 మార్చిలో ఆమోదం ఇచ్చిన నితిన్ గడ్కరీ కృషి, సహకారం నాకు ఎంతో గుర్తుంది అంటూ జగన్ వివరించారు.

# జూన్‌నుంచి వాణిజ్యసర్వీసులు

(మొదటి పేజీ (తరువాయి)

కానున్నాయన్నారు. ఈ ఎయిర్ పోర్ట్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తికానుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మితమవుతోంది. ఆదివారం ఈ ఎయిర్‌పోర్ట్‌లో న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక విమానం ల్యాండింగ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ చైర్మన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు భోగాపురం ఎయిర్ పోర్టుఅబశ్రీశ్రీకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతోపాటు విమానయాన సంస్థ అధికారులు ఘన స్వాగతం పలికారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్ పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ తెలిపింది. జూన్ 26వ తేదీన ఈ ఎయిర్ పోర్ట్‌ను ప్రారంభించనున్నారు.

# రేవంత్ వ్యాఖ్యలు అబద్ధం

(మొదటి పేజీ (తరువాయి)

అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును నాటి ప్రభుత్వం చేపట్టిందని వివరించింది. సీమకు రోజుకు మూడు టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా మాజీ సీఎం జగన్ పనులు చేపట్టారని చెప్పుకొచ్చింది. మాజీ సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిందని ఏపీ ప్రభుత్వం పేర్కొంది.కాగా, కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటి సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదు చేసిందని గుర్తు చేసింది. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేసారని వివరించింది. 2020లోనే ఈ మేరకు ఎన్జీటి, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించింది. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని తెలిపింది. చంద్రబాబు సెంట్రిక్ గా తెలంగాణ లోని అధికార.. విపక్షలు రాజకీయాలు నడుపుతూ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నాయని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో వాస్తవాలను ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు వివరించేందుకు సిద్ధమయ్యారు.

# చంద్రబాబు నోరువిప్పాలి

(మొదటి పేజీ (తరువాయి)

చేశాయి. వైఎస్ జగన్.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడితే చంద్రబాబు దాన్ని ఆపేయడం దుర్మార్గం. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా ఇరుక్కున్నారో అందరికీ తెలుసు.
గతంలో చంద్రబాబు హయాంలోనే కర్ణాటక ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచింది. చంద్రబాబు స్వార్థ రాజకీయాలు బయటపడ్డాయి. చంద్రబాబే.. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్లోకి పంపారు. వాళ్ళిద్దరూ ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉంటారు. చంద్రబాబు తీరు వల్ల రాయలసీమకు, కృష్ణా జలాల వ్యవహారంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. రేవంత్ రెడ్డి అడిగితే తిరుమలను కూడా చంద్రబాబు ఇచ్చేస్తారేమో అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# శ్రీవారి ఆలయం మూసివేత

(మొదటి పేజీ (తరువాయి)

చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. దీంతో, ఆ రోజున శ్రీవారి ఆలయం మూసివేతకు నిర్ణయించారు. సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు.అనంతరం శ్రీవారి దర్శనం భక్తులకు 8:30గం నుండి పునః ప్రారంభవుతుంది. చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వఅబశ్రీశ్రీ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సఅబశ్రీశ్రీవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. కాగా, తిరుమలలో కమాండ్ కంట్రోల్ రూం ద్వారా వైకుంఠ ద్వార దర్శనాల వేళ రద్దీని టీటీడీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడ రద్దీ ఎక్కువగా ఉంటే.. అక్కడ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి సెలవుల వేళ తిరుమలలో రద్దీ పెరిగే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 8వ తేదీతో ఉత్తర ద్వార దర్శనం పూర్తి కానుంది. కాగా.. టీటీడీకి సంబంధించిన విశిష్ఠత .. సేవలు ఎప్పటికప్పుడు భక్తులకు తెలియచేసేలా టీటీడీ కొత్త విధానం అమల్లోకి తేవాలని నిర్ణయించింది.

# ఇప్పుడేమంటావ్ ఆదీ..

**అమరావతి (తెలుగోడు ), జనవరి 4 :**



వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కుమారుడే డ్రగ్స్ కేసులో పట్టుబడటం సిగ్గు చేటని, గంజాయి, డ్రగ్స్ను పెంచి పోషిస్తున్నది కూటమి నేతలేనన్న విషయం ఈ ఘటనతో తేటతెల్లమైందని వైఎస్సార్సీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఃనిద్రలేచింది మొదలు ప్రవచనకర్తలా ఆదినారాయణరెడ్డి నీతులు చెబుతుంటారన్నారు. కానీ.. ఆయన కుమారుడు సుధీర్రెడ్డి ఇంట్లోనే డ్రగ్స్ తీసుకుంటూ తెలంగాణ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇప్పుడేమంటావ్ ఆదినారాయణరెడ్డి. అని నిలదీసారు. ఇప్పటికైనా వాస్తవాలు ఒప్పుకుంటావా? గంజాయి, డ్రగ్స్ను పెంచి పోషిస్తున్నది మీ కూటమి నేతలేనని?అని మండిపడ్డారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**సిపిఐ నాయకులు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 4 :**

కూటమి ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఐ నాయకులు కోరారు. పెద్దవడుగూరు మండలంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల కమిటీ సమావేశం సీనీయర్ నాయకులు వై. సూర్యనారాయణరెడ్డి, వడుగూరు నారాయణ, సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడు యాదవ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ చేనేత కార్మికునికీ కూటమి ప్రభుత్వము హామీ ప్రకారము 36వేల రూపాయలు అందించి చేనేతకుటుంబాలను ఆదుకోవాలని. చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించాలని, మరమగ్గాలు ఎత్తివేయాలని, ఉపాధి బిల్లులు తక్షణమే కూలీలకు అందించాలని, ఉపాధి పనిముట్లు ఇవ్వాలని, ఉపాధిహామీ పేరు మార్చకూడదని పెద్దవడుగూరు మండల కేంద్రంలో పబ్లిక్ లెట్రిన్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహ కార్యదర్శి రంగస్వామి, ఏఐటియుసి మండల కార్యదర్శి ఉశేన్ పీరా, రంగనాయకులు, అల్లాబకాష్ ,సుధాకరగౌడు, ఓంనారాయణ, ముత్యాలరెడ్డి, రామయ్య, నాగేంద్ర, మల్లికార్జనయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కండక్టర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేసిన సీఐ శ్రీనివాసులు

## ఆర్టీసీ కండక్టర్‌పై దాడి.. నిందితుల అరెస్ట్

**సీఐ శ్రీనివాసులు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 4 :**

ఆర్టీసీ బస్సు కండక్టర్ రమణయ్యతో గొడవపడి కొట్టిన చాకలి ఈశ్వరయ్యను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు యాడికి మండల పరిధిలోని నిట్టూరు గ్రామ బస్టాండ్ వద్ద శుక్రవారం రాత్రి 8 గంటలకు తాడిపత్రి డిపోకి చెందిన బస్సులో చాకలి ఈశ్వరయ్య, మరికొంత మంది ఎక్కారు. కండక్టర్‌తో వారు గొడవపడ్డారు. నిట్టూరు బస్ స్టాప్ వద్ద బస్సు దిగే సమయంలో ఈశ్వరయ్య అతని సహచరులైన చాకలి బాలన్న, కొట్టం సురేష్, చాకలి బాల నరసింహుడు, చాకలి సుదర్శన్ కండక్టర్‌పై దాచిచేశారు. కండక్టర్ రమణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ కేసులోని ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారమే తొలి ప్రధాన్యత కావాలి

**ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 4:**

రైతు సమస్యల పరిష్కారమే తొలి ప్రధాన్యత కావాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జేడీఏ, విద్యుత్ శాఖ ఎస్ఈలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా నియమింపబడిన రవి కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ గా నియమింపబడిన మోసెస్ ఎమ్మెల్యేతో మర్యాద పూర్వకంగా రామగిరి మండలం వెంకటాపురంలో భేటి అయ్యారు. అనంతపురం జిల్లాలోని మూడు మండలాల పరిధిలోని వ్యవసాయ పరిస్థితులు, అలాగే శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఉన్న మూడు మండలాల్లో విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా వ్యవసాయ పరంగా రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. పంటల విషయంలో ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా చొరవ చూపాలన్నారు.

## శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయ ప్రధాన అర్చకునికి వేద విజ్ఞాననిధి బిరుదు ప్రదానం

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 4:**

తాడిపత్రిలోని ప్రాచీన దేవాలయమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు మురలీకృష్ణ అయ్యంగార్‌కు ఆదివారం వేద విజ్ఞాన నిధి బిరుదును ప్రదానం చేశారు. అనంతపురంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆగమపండితులు మురలీకృష్ణ అయ్యంగార్‌ను ధర్మ సంరక్షకులుయని కొనియాడుతూ వేద విజ్ఞాన నిధి బిరుదు ప్రదానం చేసి, శాలువా కప్పి, జ్ఞాపికను అందచేసి సత్కరించి అభినందనలు తెలిపారు.



మురళి కృష్ణ అయ్యంగార్‌కు బిరుదు ప్రదానం చేస్తున్న దృశ్యం. : మురళి కృష్ణ అయ్యంగార్‌కు అభినందనలు తెలియజేస్తున్న అనంత బ్రాహ్మణ సేవా సంస్థ సభ్యులు

## ఆలూరులో విస్తృత తనిఖీలు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 4:**

మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఆదివారం రూరల్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. తాడిపత్రి రూరల్ శివగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై కాటయ్య, సిబ్బందితో కలసి క్షణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా రూరల్ శివగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోలే తప్పా ఘర్షణల జోలికి వెళ్ళకూడదన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే ఆ సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు.



ఆలూరు గ్రామంలో తనిఖీలు చేపట్టిన రూరల్ పోలీసులు కారులో సోదాలు చేస్తున్న దృశ్యం

# హిందూ దేవాలయాల పరిరక్షణకు నడుం బిగించండి

## అమ్మవారి ఆలయం పడగొట్టడాన్ని అడ్డుకున్న విహెచ్‌పి నాయకులు..

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 4:**

ప్రజాప్రతినిధులారా రాష్ట్రంలో హిందువులపైన హిందూ దేవాలయాలపైన జరుగుతున్న అన్యాయాలను అన్యక్రాంతాలను అరికట్టడానికి నడుం బిగించండి అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య అన్నారు. ఆదివారం తెల్లవారుజామున కళ్యాణదుర్గం రోడ్డులోని అమ్మవారి ఆలయాన్ని పడగొట్టడానికి అధికారులు పోలీసులు రావడంతో ఆలయ కమిటీ సభ్యులు విశ్వహిందూ పరిషత్ , బజరంగదళ్, బిజెపి సభ్యులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తాళంకి వెంకటరత్నమయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా దేవాలయాలను, దేవతామూర్తుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా అన్యమస్తులకు అండగా నిలబడడం చాలా బాధాకరమన్నారు.

అయోధ్యలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోనే పూజా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఎంత సవ్యంగా జరుగుతున్నాయో అలాగే మన రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ విశ్వహిందూ పరిషత్ పర్యవేక్షణ, దేవాలయాల సంరక్షణను వీహెచ్పీకి ఇవ్వాలని కోరారు . కోర్టులో కేసు వెకేట్ అయిందని దేవాలయాలను పడగొట్టడం, కోర్టులో కేసు ఉందని నగరములోని ప్రధాన కూడలి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న షాపుల సముదాయాలను పడగొట్టడానికి వెనకంజ వేయడం సమంజసము కాదన్నారు. కళ్యాణ్ దుర్గం రోడ్డులో ఉన్న అమ్మవారి విగ్రహానికి మరొక



సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

చోట స్థలం చూపించడం కాదు ఆలయ నిర్మాణం అంతా అయిన తరువాత ఆలయాన్ని మార్చాలి అన్నారు. అక్కడ రోడ్డు నిర్మాణం కూడా జరగడం లేదు కానీ ఎందుకు దేవాలయాన్ని తొలగిస్తున్నారన్నారు. ప్రముఖ పుణ్యక్షత్రం తిరుపతిలో గోవిందరాజు స్వామి ఆలయ గోపురం పైకి ఎక్కడ ఎన్నికల ఎవరి హస్తములో బయటకు తీయాలి అన్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట హిందువుల పైన దాడులు, ఆలయాలను తొలగించడం చేస్తున్న రాజకీయ ప్రముఖులు జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి రమణబాబు సోమశేఖర్, చంద్రధర్ సురేంద్ర, బిజెపి సభ్యులు రాజేష్, సంధి రెడ్డి శ్రీనివాసులు అశోక్ రెడ్డి చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం తాడిపత్రి మార్షల్ ఆర్ట్ క్రీడాకారులు

**తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 4:**

మార్షల్ ఆర్ట్స్ రంగంలో అరుదైన ఘన విజయాన్ని సాధిస్తూ సాయి నరసింహ రెడ్డి, గౌతమ్ కుమార్ రెడ్డి అద్భుతమైన స్టంట్ ప్రదర్శనతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అధికారికంగా స్థానం సంపాదించారు. ఈ ప్రత్యేక స్టంట్ కార్యక్రమం ఆదివారం పుట్లూరు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి హాజరైనారు. ఈ స్టంట్ ప్రదర్శనలో సాయి నరసింహ రెడ్డి కేవలం 3.25 సెకండ్లలో 100 టైల్స్ బ్రేకింగ్ చేసి అసాధారణ ప్రతిభను చాటారు.గౌతమ్ కుమార్ రెడ్డి 5.59 సెకండ్లలో శరీరంపై ట్యూబ్ లైట్స్ బ్రేకింగ్ చేసి ప్రేక్షకులను, అధికారులను విస్మయానికి గురిచేశారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ వెంకట్ ఈ ప్రదర్శనను ప్రత్యక్షంగా పరిశీలించి, నిబంధనలు పూర్తిగా పాటించబడినట్లు నిర్ధారించిన అనంతరం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అధికారికంగా నమోదు చేసి రికార్డు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సాయి నరసింహ రెడ్డి, గౌతమ్ కుమార్ రెడ్డి చూపిన ధైర్యం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని ప్రశంసించారు. అనంతరం ఆర్గనైజర్ సాయి మాట్లాడుతూ ఇలాంటి రికార్డు స్థాయి స్టంట్ ప్రదర్శనలు యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో ఇంకా మరిన్ని వినూత్న మార్షల్ ఆర్ట్స్ రికార్డులు సృష్టించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సాయి నరసింహ రెడ్డి గౌతమ్ కుమార్ రెడ్డి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తమ పేర్లను శాశ్వతంగా లిఖించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివయ్య, డాక్టర్ దాదా పీర్, పట్టణ ప్రముఖులు పాల్గొనిఈ రికార్డు స్థాయి విజయాన్ని సాధించిన యువకులను అభినందించారు.



తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన తాడిపత్రి క్రీడాకారులు

## అనురాధ, చంద్రకళకు స్వర్ణ నంది ఎక్సలెన్స్ అవార్డులు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 4 :**

అనంతపురం ఆవోఎపా మహిళా విభాగులో సేవా కార్యక్రమాలను అందిస్తున్న అనురాధ, చంద్రకళకు స్వర్ణ నంది ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. విజయవాడలో ఆదివారం సాయంత్రం విశ్వజనని ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధర్వంలో వివిధ సేవా కార్యక్రమాలు చేసిన వారికి అవార్డులు అందజేశారు. అనంతపురానికి చెందిన ఆవోపా ప్రెసిడెంట్ గూడూరు అనురాధ, ప్రోగ్రాం కన్వీనర్ కాకుమాని చంద్రకళ విశ్వజనని ఫౌండేషన్ హైదరాబాద్ వారి ద్వారా స్వర్ణ నంది ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవోపా మహిళ సభ్యులు సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. వారి సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గుర్తింపు తెచ్చుకుని అవార్డు అందుకుంటున్న వీరికి మహిళా సభ్యులు అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకున్న అనురాధ, చంద్రకళ

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాయకులకు ప్రశంసా పత్రాలు

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**కనేకల్ జనవరి (తెలుగోడు) 04:**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం రాయదుర్గం పార్టీ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేకల్ మండలం లోని వివిధ గ్రామాల్లో ప్రజాసేవలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్లస్టర్ యూనిట్ ఇంచార్జిలు, బిఎల్ఏలు కు మండల అధ్యక్షులు వన్నా రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను అందజేశామన్నారు. ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎన్నోవేయ ప్రయాసాలకు



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు



ప్రజాసేవలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

తట్టుకొని, ఒత్తిడులకు తలోగ్గ కొండ పార్టీ కోసం నిరంతరం కృషిచేసి పార్టీ గెలుపు కోసం ఎంతో శ్రమించారన్నారు. పార్టీ కోసం ఎల్లవేళలా కష్టపడి పని చేసిన కార్యకర్తలకు క్లస్టర్ ఇన్చార్జిలకు నాయకులకు బి ఎల్ ఏ లకు అవార్డులు అందించడం తృప్తినిచ్చిందన్నారు. ఇదేవిధంగా పార్టీకి రాబోవు రోజుల్లో మరింత కష్టపడి కృషితో పట్టుదలతో పార్టీకి సేవలు చేయడం వల్ల అత్యుత్తమమైన ప్రశంసా పత్రాలు లభించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పర సాగర సంఘం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆనంద్ రాజ్, పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కలేకుర్తి లాలెప్ప, రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, గోపులాపురం మాజీ సర్పంచ్ బసవరాజు, మార్కెట్ యార్డ్ అడ్వైజర్ చాంద్ భాషా, చెరువు నీటి సంఘం అధ్యక్షుడు వీటి రమేష్, మాజీ టిడిపి కన్వీనర్ సుదర్శన్, తదితరులకు ప్రశంస పత్రాలు అందజేశారు.



మహాజన సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

## ఘనంగా మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యాడికి(తెలుగోడు), జనవరి 4 :**

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఇంచార్జి చిన్న సుబ్బారావు సలహాలతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ సూచనలతో యాడికిలో ఆదివారం మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు, ఎంఎస్‌పి మండల కన్వీనర్ గుర్రప్ప, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు, సూర్యుడు, శ్రీరాములు, రామంజి, కుళ్లాయప్ప, పుల్లయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.




మహాజన సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

## నేడు హెచ్‌ఎల్‌సి ఎస్ఈ ఆఫీస్ వద్ద మౌన దీక్ష

**మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 4:**

పుట్లూరు, ఎల్లనూరు, తాడిపత్రి మండలాల రైతులందరూ ఈనెల 5న హెచ్ ఎల్ సి ఎస్ఈ ఆఫీస్ వద్ద మౌన దీక్ష చేపట్టేందుకు సంసిద్ధం కావాలని మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. గత పది రోజుల కిందట రైతులు జేసీ ప్రభాకర్ రెడ్డితో కలిసి మన నీటి సమస్య పైన కలెక్టర్ కి




విన్నవించుకోవడం జరిగిందని, ఆ రోజున కలెక్టర్ ఖచ్చితంగా వాటర్ డిస్ట్రిబ్యూషన్ కి ఒక ఏఈ ని సపరేట్ గా ఇచ్చి నీళ్లు విడుదల చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ఎస్ఈ కూడా మీకు ఖచ్చితంగా చెరువులు నింపుతామని మాట ఇచ్చారని తెలిపారు. రైతులందరూ నీళ్లు అడుగుతున్నారని, రైతులందరికి నీళ్లు మేం సర్దాలంటే మీరు ఇంకా పది, పదిహేను రోజులు ఆగాలని చెబుతున్నారని తెలిపారు. ఈ 15 రోజులు ఆగామంటే ఇప్పటికే గ్రామాల్లో త్రాగునీరు లేక ప్రజలు, అల్లాడుతున్నారని, ఈ పరిస్థితిని తెలిపెందేకు రైతుల మందరము ఎస్ఈ ఆఫీస్ దగ్గరికి వెళ్లి మౌన దీక్ష చేయాలని నిర్ణయించామన్నారు. కావున పుట్లూరు ఎల్లనూరు తాడిపత్రి మండలాల్లోని రైతులందరూ హెచ్ ఎల్ సి ఎస్ఈ ఆఫీస్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకోవాలని కోరారు.

## మడకశిరలో ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటు పట్ల హర్షం

**ఆర్‌డిఓను కలవనున్న జనసేన నాయకులు ..**
**నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి..**

**రోళ్ల (తెలుగోడు), జనవరి 4 :**

మడకశిరలో ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే యం యస్ రాజు, మాజీ యంఎల్‌సి గుండుమల తిప్పేస్వామికి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ తరపున నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త రంగస్వామి కృతజ్ఞతలు తెలియజేసారు. మడకశిర ఆర్ డిఓ ఆనంద్‌ని సోమవారం మర్యాద పూర్వకంగా కలవనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు, ఎం యం సి డైరెక్టర్ లు,జిల్లా కార్యదర్శులు రాష్ట్ర డైరెక్టర్‌లు ,చెరువు అయకట్ట డైరెక్టర్ లు, సింగిల్ విండో డైరెక్టర్ లు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.



## త్రో బాల్ బాయ్స్ విభాగం జాతీయ విజేత గాండ్ల రంజిత్ కుమార్‌కు ఘన సన్మానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 4:**

ఇటీవల గుజరాత్ లో జరిగిన త్రో బాల్ బాయ్స్ నేషనల్ పోటీల్లో విజేత అయిన గాండ్ల దూలం లలితమ్మ రామ్మోహన్ దంపతుల కుమారుడు గాండ్ల దూలం రంజిత్ కుమార్ ను రాచానపల్లిలోని వారి స్వగృహంలో ఆదివారం రాత్రి అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షమ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు చిగిచెర్ల నాగరాజు మాట్లాడుతూ, రంజిత్ కుమార్ సాధించిన విజయం అపూర్వమైనదని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, ఉన్నతమైన శిఖరాలన్ని అధిరోహించాలని, తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. గాండ్ల సంక్షమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, స్పోర్ట్స్ రంగంలో జాతీయస్థాయిలో రాణించడం ఎంతో హర్షనియమన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర మీడియా సెక్రెటరీ కెపి కుమార్ మాట్లాడుతూ, గాండ్ల కులస్తులు ఐఏఎస్ ఐపీఎస్ లతోపాటు గ్రూప్ 1 గ్రూప్ 2 పోస్టులు, ఇతర అనేక రంగాల్లో రాణిస్తున్నారని, అయితే భారతదేశ స్థాయిలో స్పోర్ట్స్ విభాగంలో అత్యంత స్వల్పంగా ఉన్నారని, అలాంటి ఈ రంగంలో అనంతపురం జిల్లా నుంచి గాండ్ల రంజిత్ కుమార్ విజయం సాధించడం కులస్తులందరికీ గర్వకారణం అన్నారు. ఎందరికో కానున్న రోజుల్లో స్ఫూర్తిదాయకంగా రంజిత్ కుమార్ నిలవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యా కమిటీ కన్వీనర్ లెక్చరర్ పార్నపల్లి రవికుమార్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కే.విజయలక్ష్మి, తదితరులు రంజిత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. రంజిత్ కుమార్ ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నరసింహుడు పాల్గొన్నారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన విలేజ్ సర్వేయర్ల కమిటీ

## జిల్లా విలేజ్ సర్వేయర్ అసోసియేషన్ ఎన్నిక

**రోళ్ల (తెలుగోడు), జనవరి 4:**
సత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి మహేశ్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం పుట్టపర్తిలోని ఆర్ డి ఓ కార్యాలయంలో విలేజ్ సర్వేయర్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా కార్తీక్,ఉపాధ్యక్షులుగా సురేష్, కార్యదర్శిగా మనోహర్, సహాయ కార్యదర్శిగా బాలాజీ నాయక్,కోశాధికారిగా ఆనంద్, ఉమెన్స్ సెక్రటరీగా రాధిక, ఐటీ అండ్ కమ్యూనికేషన్ కార్యదర్శిగా రాజశేఖర్, వెల్ఫేర్ కార్యదర్శిగా చేతన్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ కార్యదర్శిగా పవన్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా బాలచంద్ర లీగల్ అండ్ డిసిప్లీనరీ సెక్రటరీగా-ప్రదీప్ కుమార్, జిల్లా సలహాదారుగా అశ్వర్థ నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న గుండుమల తిప్పేస్వామి

## టీడీపీలో చేరిన వైకాపా నాయకులు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గుండుమల

**రోళ్ల (తెలుగోడు), జనవరి 4 :**
మడకశిర మండలం జక్కేపల్లి, గుడ్డంపల్లి గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగు దేశం పార్టీ లో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. హరనాథ్, సిద్దెగౌడ్, నగేష్,రమేష్, మంజునాథ్ తదితరులతో కలిపి 10 కుటుంబాలు తెలుగు దేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మ నారాయణ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, నరసిగౌడ్, హరినాథ్, హనుమంతరాయప్ప, డీలర్ నరసిగౌడ్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడు మడకశిర ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రత్యేక రెవెన్యూ క్లినిక్స్

తహసీల్దార్ షేక్షావలి..

**రోళ్ల, (తెలుగోడు )జనవరి 4 :**
మడకశిర లో ఇటీవల ప్రారంభించిన రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక రెవిన్యూ క్లినిక్స్ నిర్వహిస్తునట్లు తహసీల్దార్ షేక్షావలి తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, రైతులు సాధారణ ప్రజల మండల పరిధిలో భూమి సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సోమవారం నిర్వహించనున్న రెవెన్యూ క్లినిక్‌లో రొల్ల మండలానికి సంబంధించిన భూ సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్‌లో అడంగల్ తప్పుల సవరణ మ్యుటేషన్, పట్టాదారు పేరు మార్పు,పట్టాదారు పాస్‌బుక్ సమస్యలు,వారసత్వ నమోదు, 22-ఎ భూముల సమస్యలు, రస్తా (దారి) వివాదాలు, ఆక్రమణలపై ఫిర్యాదులు, ఇతర భూ సంబంధిత సమస్యలు, వంటి అంశాలను సంబంధిత రెవెన్యూ అధికారులు క్షణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కారం చూపుతారన్నారు. రొళ్ల మండల ప్రజాప్రతినిధులు, రైతులు భూమి యజమానులు తమ పరిధిలోని ప్రజలకు ఈ విషయాన్ని విస్తృతంగా తెలియజేసి, భూ సమస్యలు ఉన్న వారు సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌తో హాజరుకావాలని కోరారు .ఈ అవకాశాన్ని వినియోగించుకొని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని తెలిపారు.



## తీరిన నీటి సమస్య

ఎస్సీ కాలనీవాసుల హర్షం..

**అగళి (తెలుగోడు) జనవరి 4 :**
అగళి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత కొద్ది రోజులుగా తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. దీంతో అగళి ఎస్సీ కాలనీలో ఆర్డిటి బిల్డింగ్ వద్ద స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప కొత్తగా తాగునీటి బోరు వేసి నీటి సమస్యను పరిష్కరించారు.బోరులో నీరు పుష్కలంగా పడడంతో బోరులోకి మోటారును,కొత్త పైపులను,కేబుల్ వైరును వదిలి,స్టార్టర్ ను అమర్చి నీటి సమస్యను తీర్చారు. అగళి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ఎస్సీ కాలనీ వాసులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బోరులో పుష్కలంగా మీరు వస్తున్న దృశ్యం

# ఆలయాల నిర్మాణానికి రావి కుటుంబం భారీ విరాళం

### అయ్యప్ప ఆలయానికి రూ. లక్ష ఇరవై మూడు వేలు అందజేత.. షిరిడి సాయి ఆలయానికి రూ. లక్ష 18 వేలు అందజేత..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 4:**
ఆధ్యాత్మిక చింతనతో దైవ కార్యాల్లోనూ తమ వంతు భాగస్వామ్యం ఉండాలని భావించిన డిప్యూటీ ఎంపీడీవో రావి విజయ్ శేఖర్ నాయుడు కుటుంబం తమ ఉదారతను చాటుకుంది. బత్తలపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న రెండు ప్రధాన ఆలయాలకు సుమారు రెండున్నర లక్షల రూపాయల భారీ విరాళాన్ని అందించి, ఆధ్యాత్మిక సేవా నిరతిని చాటుకున్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లి కి చెందిన పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు రావి నారాయణప్ప, రావి వెంకట లక్ష్మమ్మ దంపతుల కుమారుడు తాడిమర్రి డిప్యూటీ ఎంపీడీవో విజయ్‌శేఖర్ నాయుడు, ఆయన సతీమణి అరవిందదేవి కలిసి, గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి రూ. 1,23,116 నగదును గురుస్వామి సెట్ అప్ప స్వామికి అందజేశారు. అలాగే నూతనంగా నిర్మించనున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిర నిర్మాణ నిధికి రూ. 1,18,000 నగదును ఆలయ కమిటీ సభ్యులకు సమర్పించారు.

ఈ సందర్భంగా అయ్యప్ప, షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సంపద కన్నా దానగుణం గొప్పదని, విజయ్ శేఖర్ నాయుడు కుటుంబం అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆలయ నిర్మాణ పనులకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు చేయూతనివ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు కోనంకి హిమజా చౌదరి, శశాంక్, నిహీరా, రావి జస్వంత్, భరత్, ఆలయ కమిటీల ప్రతినిధులు జక్కంపూడి పురుషోత్తం చౌదరి, అక్కిం ప్రతాప్, కుమ్మర శివయ్య, బొమ్మినేని రాము, చీమల నారాయణస్వామి, బత్తలపల్లి మురళీధర్ రావు, ముల్లగురు అయ్యప్ప, మదనాపు కొండన్న తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి నగదు అందజేస్తున్న రావి కుటుంబ సభ్యులు



షిరిడి సాయి ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో కుటుంబ సభ్యులు

# వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 4 :**
మండల పరిధిలోని నల్లబోయనపల్లి ఎస్సీ కాలనీలో వెలసిన పెద్దమ్మతల్లి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. గత మూడు రోజులుగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నుంచి జాతీయ రహదారికి సమీపంలో ఆర్డీటి సహకారంతో ఇల్లు నిర్మించుకొని కాలనీ ఏర్పాటు చేస్తున్నారు. కాలనీకి నలువైపులా బొడ్రాయిలను ప్రతిష్ఠించారు. ఎలాంటి కీడు సోకకుండా ఇలా బొడ్రాయిలను ప్రతిష్ఠించినట్లు కాలనీవాసులు తెలిపారు. కాలనీ సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. కాలనీలోని ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి జ్యోతులు,బోనాలు తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. అమ్మవారికి వందలాది మంది మహిళలు కుంకుమార్చన, విశేష అలంకరణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జంతుబలులు సమర్పించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పెద్దమ్మతల్లికి బోనాలు తీసుకువెళ్తున్న కాలనీవాసులు



విశేష పూజలు అందుకుంటున్న పెద్దమ్మతల్లి

# హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులుకు అరుదైన పురస్కారం

**అగళి (తెలుగోడు) జనవరి 4 :**
హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ చంద్రా ఆంజనేయులు కు అరుదైన పురస్కారం లభించింది. హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో సంచలనం రేపిన ఎస్‌బిఐ దోపిడీ కేసును సీఐ చంద్రాంజనేయులు ఛేదించారు. హర్యానకు చెందిన కరుడుగట్టిన దోపిడీ దొంగల ముఠాను చంద్రాంజనేయులు అరెస్టు చేశారు. దోపిడీకి గురైన ఖాతాదారుల బంగారంనగలను ధైర్య సాహసాలతో రికవరీ చేసిన సీఐ పనితీరును గుర్తించిన పోలీసు ఉన్నతస్థాయి అధికారులు ప్రశంసలతో ముంచెత్తారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో ఎస్పీ సతీష్ కుమార్ చంద్రాంజనేయుల ప్రతిభను గుర్తించి అవార్డు అందజేశారు.



హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులును అభినందిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

# దామోదరం సంజీవయ్య విగ్రహం ఏర్పాటుకు సహకరించండి

### మాలల ఆత్మీయ సమావేశం ..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 4**
మండల పరిధిలోని హేమావతి రోడ్డు కాచికుంట, ఉదుగూరు గ్రామాల మధ్యలో ఉన్న శ్రీ కరియమ్మ దేవాలయం వద్ద ఆదివారం మాలల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు కోట్ల గంగాధర్, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, తాలూకా కార్యదర్శి సోమకుమార్, తాలూకా దామోదర్ సంజీవయ్య కమిటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దున ఉన్నమడకశిరలో మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు మాల సోదరులు కృషి చేయడం అభినందనీయమన్నారు. దీనికి సహకరించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉరుములు కొట్టే వృత్తిలో ఉన్నమాల సోదరుల సమస్యను పరిష్కరించడానికి త్వరలో అనంతపురంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు మాట్లాడుతూ మాలల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. మడకశిరలో మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు దీనికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి నియోజకవర్గ మాల సోదరులు ప్రతి గ్రామాల నుండి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా మాల సోదరులుపిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని అప్పుడే తమకు సమాజంలో గౌరవం లభిస్తుందని జిల్లాస్థాయి మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశం నందు దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటుపై చర్చించడంతోపాటు మాల మహా నాడు నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మరియు వనభోజన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోమండల మాల సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి తాలూకా ఉపాధ్యక్షుడు జయారామప్ప, మందలపల్లి బసవరాజు,,మెపా అధ్యక్షుడు వెంకటేష్, మెపా ఉపాధ్యక్షుడు మల్లికార్జునయ్య, మండల ఉపాధ్యక్షులు ఉదుగూరు రాజప్ప, సీనియర్ నాయకులు ఆగలి వెంకటస్వామి, పోస్ట్మాస్టర్ మధు,అశోక్, అగ్రహారం మోహన్, నాగరాజు, గుడిబండ మూర్తి, ఉపాధ్యాయుడు ఆర్. తిప్పేస్వామి, గౌడనకుంట పిఎస్ శ్రీనివాస్, లతోపాటు జిల్లా స్థాయి మరియు మండలంలోని మాల సోదరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ



మాట్లాడుతున్న అగళి వెంకట స్వామి.



ఆత్మీయ సమావేశానికి హాజరైన మాలసోదరులు




ఎమ్మెల్సీ భూమిరెడ్డిని కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివశంకర్ , నాయకులు

## ఎమ్మెల్సీ భూమిరెడ్డిని కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివశంకర్

**తనకల్లు (తెలుగోడు), జనవరి 4:**
పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. శివశంకర్ కలిసి ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఏ డైరీ, 2026 క్యాలెండర్‌ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. 100 రోజుల్లో భాగంగా మార్కుల జాబితాలో ఆలస్యానికి ఉపాధ్యాయులకి ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని, పీఆర్‌సి ప్రకటించాలని, ఆలోపు 40 శాతం ఫిట్మెంట్ ప్రకటించి, పెండింగ్ డిఏ ఇవ్వాలన్ని తమిళనాడు ప్రభుత్వం సిపిఎస్ విధానంలో చేసిన మార్పులు మన రాష్ట్రంలో కూడా తేవాలని, సింగిల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పగిరి ప్రకాష్, రామచంద్ర, రమేష్ తదిరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు ముఖ్యమంత్రి తీరని ద్రోహం

*తెలంగాణ సీఎం వ్యాఖ్యలతో బట్టబయలైన చీకటి ఒప్పందం ..*
*రాయలసీమను ఎడారిగా మార్చేందుకు కుట్ర..*
*వైఎస్ఆర్సీపి రాష్ట్ర విభజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్ ..*

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 4:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తెలంగాణ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని వైఎస్ఆర్సీపి రాష్ట్ర విభజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం డి. చెర్లోపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమను ఎడారిగా మార్చేందుకు చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల మధ్య జరిగిన చీకటి ఒప్పందం ఇప్పుడు బహిర్గతమైందని మండిపడ్డారు.



తెలంగాణ అసెంబ్లీలో శనివారం జరిగిన చర్చలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వల్ల కుట్ర బయటపడింది అన్నారు. నేను కోరడం వల్లే చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేశారు అని రేవంత్ రెడ్డి సభలో వెల్లడించడాన్ని చల్లా మహేష్ గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలు చంద్రబాబు రాయలసీమ ద్రోహి అనడానికి సజీవ సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమకు సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. అదేవిధంగా తండ్రి బాటలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఖర్చు చేసి, రాయలసీమను రతనాలసీమగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబు నాయుడు, అదే ప్రాంతాన్ని ఎడారిగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ల హక్కులను వదులుకున్న ఆయన, ఇప్పుడు ఏపీకి రావాల్సిన నిధులను కూడా ఆపేసి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సీఎంతో కుదుర్చుకున్న ఈ రహస్య ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బట్టబయలు చేసి, రాయలసీమ ప్రజల హక్కుల కోసం వైఎస్ఆర్సీపి పోరాటం ఆగదు అని చల్లా మహేష్ హెచ్చరించారు.

## యాదవుల ఆత్మీయ సమావేశం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 4:**
అమరాపురం మండలం ఊదుగురు గ్రామం వద్ద తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి తోటలో ఆదివారం యాదవుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు యాదవుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా యాదవుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్ యాదవ్ మాట్లాడుతూ అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక యాదవ్ సన్మానం గురించి ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు యాదవుల సంఘం అధ్యక్షుడు తెలిపారు. రాబోవు దినాల్లో మరిన్ని కీర్తి ప్రతిష్టలు ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావాలని ఈ సందర్భంగా యాదవుల సంఘం తరపున అభినందన సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లను కలిసి యాదవ కమ్యూనిటీ భవనం మంజూరుకు విన్నవించనున్నట్లు యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. యాదవులను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమస్యల స్థానం కల్పించాలని రాజకీయ పార్టీల నాయకులకు విన్నవించారు. గ్రామస్థాయిలో యాదవ సంఘాల ఏర్పాటు పై చర్చించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరాపురం సిద్దేశ్వర కేఎన్ఎం శివకుమార్, కే ఎన్ ఎం సురేష్, గుమ్మన్న యాదవ్, చిత్తయ్య యాదవ్ ,శేషు యాదవ్, ఆర్.ఎం.సి. మంజునాథ్ యాదవ్, వెలుగు సి. సి.దేవరాజ్ యాదవ్, రఘు యాదవ్, హేమావతి జగన్నాథ్, గొల్లమార్నాలి గౌడ రంగప్ప, కరి దాసన్న హట్టి మడకశిర తాలూకా తెలుగు యువత అధ్యక్షుడు కాంతరాజు, మద్దనకుంట ,మల్లేష్ యాదవ్, ఈ అభినందన సభకు మండలంలో ఉన్న యాదవులందరూ విచ్చేసి దీపిక ను అభినందించి ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేసినట్లు యాదవుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్ యాదవ్ తెలియజేశారు.



యాదవుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న యాదవులు

## ఈనాటి తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

*మాజీ సర్పంచ్ నందరాజనపల్లి నింగన్న..*

**అగళి(తెలుగోడు), జనవరి 4:**
మండల పరిధిలోని నందరాజనపల్లి గ్రామంలో ఆదివారం మాజీ సర్పంచ్ నింగన్న ఆధ్వర్యంలో ఈనాటి తెలుగోడు దినపత్రిక క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనాటి తెలుగోడు దినపత్రిక యాజమాన్యానికి, ఈనాటి దినపత్రిక సంస్థలో పనిచేస్తున్న విలేకరులకు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమాజానికి వారధిలా పనిచేస్తూ అనతి కాలంలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపు తెచ్చుకుందని తెలుగోడు దినపత్రిక భవిష్యత్తులో మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లాలని ఆకాంక్షంచారు .ప్రజల మన్ననలు పొంది మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ రామచంద్రప్ప,మాజీ సర్పంచ్ నింగన్న దంపతులతో పాటు గ్రామం లోని యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



తెలుగోడు దినపత్రిక 2026 క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మాజీ సర్పంచ్ నింగన్న



వైయస్సార్ సిపి శ్రీశైలం టౌన్ ప్రెసిడెంట్ సిహెచ్. పుల్లయ్య

## తెలుగోడు దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 4 :**
శ్రీశైలంలో తెలుగోడు దినపత్రిక నూతన క్యాలెండర్లను శ్రీశైలం టౌన్ వైఎస్సార్సీపీ ప్రెసిడెంట్ సిహెచ్. పుల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే తెలుగోడు దినపత్రిక ప్రజలకు ఎంతో చేరువైందని, తక్కువకాలంలో ప్రజలు ఆదరాభిమానాలు పొందడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు రాజారెడ్డి కే.ఏడుకొండలు, బి.ఎన్.వి కుమార్, జేమ్స్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగోడు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

## పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

బీటీఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ డిమాండ్

**పెద్దకడబూరు, జనవరి 4 :**
పిల్లలు తక్కువగా ఉన్నారనే నెపంతో పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, లేకపోతే బీటీఏ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆదివారం ఆదోని పట్టణంలో బీటీఏ 2026 డైరీ, క్యాలెండర్ ను డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్, ఎంఈవోలు భూపాల్ రెడ్డి, శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీటీఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో నిజాయితీగా పనిచేస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం పిల్లలు తక్కువగా ఉన్నారని పాఠశాలలను మూసివేయడం తగదని అన్నారు. ప్రభుత్వం గనుక దీనిపై పునరాలోచించపోతే బీటీఏ ఆధ్వర్యంలో ఉద్యమం చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పీపీపీ మంత్రం జపిస్తుందని, ఇది ఎంత మాత్రం సమంజసంకాదని భాస్కర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధినేతర పనులను చెప్పడంవల్ల బోధన కుంటుపడిందన్నారు. కాబట్టి ఉపాధ్యాయులకు బోధన తప్ప ఇతర పనులు వద్దని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జయరాం, చంద్రశేఖర్, కేసన్న, రాము, లక్ష్మన్న, రామన్న, మల్లి, శ్రీనివాసులు, నవీన్ కుమార్, మహిళా ఉపాధ్యాయులు దానమ్మ, రూపా రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



బీటీఏ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



టిడిపి జిల్లా అధ్యక్షురాలు. గుడిసె కృష్ణమ్మ కలిసిన కౌతాళం నాయకులు సురేష్ నాయుడు , సతీష్ నాయుడు

## తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మకు సన్మానం

కౌతాళం తెలుగుదేశం పార్టీ నాయకులు

**కౌతాళం (తెలుగోడు), జనవరి 4 :**
తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ మహిళను అధ్యక్షురాలిగా నియమించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి సారథ్యంలో మరింత అభివృద్ధికి సహకరించే విధంగా అధిష్టానానికి తెలియజేయాలని, ,పరిశ్రమలు రప్పిస్తే వలసలు నివారణకు పెద్ద పీట వేసిన వాళ్లుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి మీ సారథ్యంలో కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పట్టాభి, యంకన్న,హాల్వి సిద్దప్ప,దొరబాబు,సతీష్ నాయుడు, మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, తెదేపా సర్పంచ్ లక్కే గోవిందు, ఆది సత్యనారాయణ, భాస్కర్,సాయి, చింటు పాల్గొన్నారు.



టిడిపి జిల్లా అధ్యక్షురాలు. గుడిసె కృష్ణమ్మ కలిసిన కౌతాళం నాయకులు సురేష్ నాయుడు , సతీష్ నాయుడు

## నాబార్డు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 4 :**
పెద్దకడబూరు గ్రామంలోని దొడ్డిమేకల సర్కిల్ నుంచి ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో 117 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ దొడ్డిమేకల సర్కిల్ లోని ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో చినుకు పడితే



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

చాలు చిత్తడి మారుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని నాబార్డు నిధులతో జెడ్పీ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ స్వామిరాజు బంక్ నుంచి మంచోది జయరాజు ఇంటి వరకు 117 మీటర్లు సీసీ నిర్మించడానికి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే మరో 53 మీటర్లు బీటీ రోడ్డు నిర్మిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు బొగ్గుల నరసన్న, గుమ్మల ఆశన్న, యిమ్మానుయేల్, ఆదాం, దేవసహాయం, సుధాకర్, సందీప్, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.




సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున

## చంద్రబాబు రాయలసీమ ద్రోహి

### ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి..

**పెద్దకడబూరు, జనవరి 4 :**
తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చరిత్రలో రాయలసీమ ద్రోహిగా నిలిచిపోతారని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు పాలనలో అమరావతి తప్ప సీమ ప్రాంతానికి నిధులు, ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాయలసీమకు సాగునీటిని అందించే విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంలు కుమ్మక్కై తీవ్ర అన్యాయానికి పాల్పడుతున్నారన్నారు. వారి స్వలాభం కోసం రాయలసీమ ప్రజల జీవనాడిగా చెప్పుకునే కృష్ణ జలాలు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి, రాయలసీమకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వంలో మంత్రులుగాను, ఎమ్మెల్యేలుగాను కొనసాగడానికి ఎలాంటి నైతిక



మాట్లాడుతున్న మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

హక్కులేదని, ప్రజల ప్రయోజనాలు కాపాడలేని వీళ్లంతా చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పేరు వస్తుందని, గత ప్రభుత్వంలో చంద్రబాబు తెలంగాణలో ఉన్న టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి రాయలసీమలోని ప్రాజెక్టుల గురించి పట్టించుకోవాలని హితవు పలికారు.

## పరిసరాల పరిశుభ్రతే పంచాయతీ లక్ష్యం

### జేసీబి ద్వారా డ్రైనేజీ పూడిక తీత, దిబ్బలు తొలగింపు ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 4 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి గ్రామంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో జేసీబీ ద్వారా డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టారు. అలాగే రహదారిలో వేసిన దిబ్బలను జేసీబీ ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంద్రకళ, గ్రామ వైసీపీ నాయకులు యంకప్ప స్వామి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పని చేస్తుందని తెలిపారు. గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలు దరికి రావన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శాంతి తదితరులు పాల్గొన్నారు.



ముళ్ల కంపలను తొలగిస్తున్న దృశ్యం




డ్రైనేజీ పూడిక తీసిన దృశ్యం. రాగిమాన్ దొడ్డిలో రహదారిపై ఉన్న దిబ్బలను తొలగిస్తున్న దృశ్యం



రేఖ నర్సింగ్ హెూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా. బి వి. జయ నాగేశ్వర రెడ్డి

## రేఖ నర్సింగ్ హెూమ్ ప్రారంభం

### ఎమ్మెల్యే డా. బి వి. జయ నాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 4 :**
ఎమ్మిగనూరు పట్టణంలోని పెద పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేఖ నర్సింగ్ హెూమ్‌ను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే హాస్పిటల్ ప్రాంగణాన్ని సందర్శించి, అవుట్ పేషెంట్ విభాగం, కన్సల్టేషన్ రూములు, ఆపరేషన్ థియేటర్ (లు) తదితర సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా హాస్పిటల్ నిర్వహణ ఉండాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజారోగ్య సేవల్లో ఈ సంస్థ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డా. బి వి. జయ నాగేశ్వర రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



ఊరేగింపు నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

## వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురోను వెంటనే విడుదల చేయాలి

**ఆదోని (తెలుగోడు), జనవరి 4 :**
లాటిన్ అమెరికా దేశమైన వెనిజులా దేశంపై అమెరికా ఉగ్ర దాడిని ఖండిస్తూ అమెరికా నిర్బంధంలో ఉన్న వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురో మరియు అతని భార్యను వెంటనే విడుదల చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆదోనిలో నిరసన తెలియజేసింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి ఎస్ గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆదోని మండల కార్యదర్శి కే లింగన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న మాట్లాడుతూ అమెరికా తన ఆధిపత్యం కోసం బలహీనమైన దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ స్వ లాభం కోసం ఆ దేశ ప్రజల పై దాడులు చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రస్తుతం వెనిజులా అధ్యక్షుడిగా కొనసాగుతున్న నికోలస్ మధురో మరియు అతని భార్య సిలియా ఫ్లో రెస్ ను కూడా అమెరికా సైన్యం నిర్బంధంలో ఉంచుకొని వెనిజులలో తన ఆధిపత్యం మరియు చమురు కోసం భయపెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలన్నీ కూడా వెనిజులాపై అమెరికా దాడిని ఖండిస్తున్నాయని, ఐక్యరాజ్యసమితి కూడా ఖండించిందని అన్నారు. అమెరికా తన సామ్రాజ్యవాదాన్ని విడనాడాలని లేనిపక్షంలో తీవ్ర ప్రతిఘటన ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల, నాయకులు కృష్ణమూర్తి, భాష, తిక్కప్ప, డివైఎఫ్ఐ నాయకులు రాజు, ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగమ్మ దేవాలయానికి విరాళం ఇచ్చిన ఉరుకుంద ఈరన్న దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఛైర్మన్ చెన్న బసప్ప

## గంగమ్మ దేవాలయానికి లక్ష విరాళం

ఉరుకుంద ఈరన్న దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఛైర్మన్ చెన్న బసప్ప..

**కౌతాళం (తెలుగోడు), జనవరి 4 :**
కౌతాళంలోని బారిక వీధిలో గంగపుత్రుల కుల దైవమైన గంగాదేవి నూతన దేవస్థానం నిర్వాణానికి ఉరుకుంద ఈరన్న దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఛైర్మన్ చెన్న బసప్ప ఆదివారం లక్ష రూపాయలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారులి. ఈ కార్యక్రమంలో కబ్బేరు వెంకోబా కబ్బేరు ఈరన్న రంగయ్య నాగరాజు రాగప్ప ఎరిగేరి మాబు సాబ్ పుగ్గి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## దర్గా సయ్యద్ కాసింబి రెండవ ఉరుసు

**కౌతాళం (తెలుగోడు), జనవరి 4 :**
కౌతాళం ఉరుకుంద రహదారిలో ఈసనాలు దగ్గర వెలసిన దర్గా సయ్యద్ ఖాదర్ భాషా సాహెబ్ ఉరుసు దర్గా సయ్యద్ కాసింబి రెండవ ఉరుసు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు అనంతరం దర్గా సయ్యద్ షా ఖాజా పీర్ సాహెబ్ (చిన్న తాత) ప్రత్యేక ఫాతేలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సొసైటీ ఛైర్మన్ వెంకటపతి రాజు , కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజనంద్ , తెలుగు యువత నాయకులు సుల్తాన్ సుభాన్, గొట్టయ్య , కౌతాళం గ్రామ కమిటీ జనరల్ సెక్రెటరీ లింగేష్ తదితరులు పాల్గొన్నారు.




దర్గాలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

# వెనిజులా అధ్యక్షుడిపై అమెరికా కుట్రలకు ఖండన

**డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 4:**
వెనిజులా అధ్యక్షుడికి వ్యతిరేకంగా అమెరికా దాని మిత్రదేశాలు సాగిస్తున్న అప్రజాస్వామిక చర్యలను, అక్రమ అరెస్టుల కుట్రలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ప్రకటనలో తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దేశంపై అమెరికా సాగిస్తున్న ఆధిపత్య ధోరణి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం అన్నారు.




ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ వెనిజులా ప్రజల తీర్పును గౌరవించకుండా, అక్కడి ప్రభుత్వాన్ని కూలదోయాలని అమెరికా ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలకే విఘాతం అన్నారు. వెనిజులాలోని సహజ వనరులను, ముఖ్యంగా చమురు నిల్వలను హస్తగతం చేసుకోవడమే లక్ష్యంగా అమెరికా ఈ తరహా అక్రమ ఆంక్షలకు మరియు కుట్రలకు పాల్పడుతోందన్నారు. వెనిజులా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ మదురో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూడటం అమానుషం అన్నారు. వెనిజులా అంతర్గత విషయాల్లో అమెరికా జోక్యాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. తమ నాయకుడిని ఎన్నుకునే హక్కు కేవలం వెనిజులా ప్రజలకు మాత్రమే ఉంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వెనిజులా యువతకు, ప్రజలకు ఙీ× తన సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తోంది అని తెలిపారు. వెనిజులా గడ్డపై అమెరికా పెత్తనం సాగనివ్వబోమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభ్యుదయ శక్తులు ఈ అన్యాయాన్ని ఎదిరించాలని పిలుపునిస్తున్నామన్నారు.



# 37మందికి రూ.32లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే పరిటాల సునీత ..**

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 4:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్యమంత్రి సహాయనిది, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు, 32లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 2 ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కష్ట సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా 857మందికి రూ.7.50కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 594మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30లక్షలు, ప్రమాద బీమా ద్వారా మరో 9మందికి రూ.42లక్షల సాయం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున వైద్యానికి సాయం చేయలేదని అన్నారు.

# బద్వేల్ వైకాపాలో ఆ 'నలుగురు' ప్రభావం!

**నూతన సంవత్సర వేడుకలకు కీలక నేతల గైర్హాజరు..**
**ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డికి రాజకీయంగా తీవ్ర పరాభవం..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 4:**
బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఓ నలుగురి పెత్తనం పలువురికి ఇబ్బందిగా మారిందని ప్రజలు. కార్యకర్తలు. పాలకవర్గం నేతలు. గుసగుసలాడుకుంటున్నారు. పార్టీలో కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన 'ఆ నలుగురు' వ్యవహారం తాజాగా తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల సోషల్ మీడియా, వాట్సాప్ వర్గాల్లో విస్తృతంగా వైరల్ అయిన నేపథ్యం . ఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలపై స్పష్టమైన ప్రభావం చూపినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.
నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర కార్యదర్శి స్థాయి, మొదలుకొని జిల్లా కార్యదర్శులు రాష్ట్ర మరియు జిల్లాలోని వివిధ విభాగాలలో పార్టీ పదవులు కలిగిన నేతలు అత్యధిక మంది బద్వేలు మున్సిపాలిటీ పాలకవర్గం కౌన్సిలర్లు. ఎంపీటీసీలు. సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరుకాకుండా పూర్తిస్థాయిలో బహిష్కరించడం రాజకీయంగా దుమారం రేపింది.



పార్టీ కోసం ఎండలో, వర్షంలో, కష్టకాలంలో మా అహర్నిశలు పని చేసిన నాయకులు, కార్యకర్తలను పక్కన పెట్టి
'ఆ నలుగురు'కే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడులకు గురవుతున్నారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ అసంతృప్తి నూతన సంవత్సర వేడుకలకు గైర్హాజరు రూపంలో బహిర్గతమైందని సమాచారం.
ఆ నలుగురు దయా దక్షిణ్యాలు అనుమతి లేనిదే ఎమ్మెల్సీ గోవిందరెడ్డి దర్శనం దుర్లభం అని వాపోతున్నారు. వారి వ్యవహార తీరు మరోసారి చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న "ఆ నలుగురూ" ప్రవర్తనే అద్దం పట్టినట్టయిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ నలుగురు ప్రవర్తన కారణంగానే నూతన సంవత్సర వేడుకలకు మరొక క్రియాశీలక నేత నల్లేరు విశ్వనాథరెడ్డికి బలం చేకూరినట్టయింది.
లి ఎమ్మెల్సీ గోవింద రెడ్డి రాజకీయంగా తీవ్ర అవమానానికి, పరాభవానికి గురయ్యారని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.
ప్రత్యేకంగా పార్టీ ముఖ్య నేతలు. పేరెన్నిక అగ్ర నేతలు. ఈ స్థాయిలో గైర్హాజరు కావడం బద్వేల్ రాజకీయాల్లో అరుదైన పరిణామంగా చర్చకు వస్తోంది. ఇక 'ఆ నలుగురు' ప్రభావం భవిష్యత్తుపై 'నీలినీడలు' కమ్ముకునే పరిస్థితి వచ్చిందని పార్టీ అంతర్గతంగా గట్టిగానే చర్చ సాగుతోంది అని చెప్పవచ్చు. నాయకులు, కార్యకర్తలను విస్మరిస్తే పార్టీనే ప్రజల నుంచి దూరం చేసినట్టేనని అనేక మంది పార్టీ శ్రేణులు హెచ్చరిస్తున్నారు. సేవ ఆధారంగా పార్టీ అభివృద్ధి చెందుతుంది. ప్రజల మధ్య నుంచి నాయకులు వస్తారు. రాజకీయ చరిత్ర చెబుతున్న సత్యం ఒక్కటే . నాయకులను, కార్యకర్తలను. ప్రజలను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరించి పట్టించుకోని పార్టీలు ఎన్నికల ముందే కాదు ప్రజల ముందు కూడా బలహీనపడతాయి. అన్న సత్యం గుర్తెరగాలి. ఈ పరిణామాలపై పార్టీ అధిష్ఠానం, జిల్లా నాయకత్వం ఎలా స్పందిస్తుందో బద్వేల్ రాజకీయ భవిష్యత్తు ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.
బద్వేల్ నియోజకవర్గంలో బలమైన నేత వైఎస్ఆర్ కుటుంబానికి వీరు విధేయుడు అయిన నల్లేరు విశ్వనాథరెడ్డి రోజు రోజుకు తన యొక్క సామాజిక సేవలు విస్తృత పరుచుకుంటూ అటు పార్టీ పై ఇటు ప్రజా సమస్యలు పై దృష్టి కేంద్రీకరించి ఒక బలమైన పునాదిని ఏర్పరచుకుంటున్నారు. ఆ నలుగురి ప్రమేయం వారి అనుమతి లేనిదే ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి దర్శనం కలగడం లేదని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు ఒకింత అసహనానికి గురవుతున్నట్లుగా భోగట్టా..!

# ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని అనుసరించాలి

**ఓంకార నంద పీఠాధిపతులు ఓంకార నంద భారతీస్వామి ..**
**ఘనంగా హిందూ సమ్మేళనం**

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 4:**
ప్రతి హిందువు మన సనాతన ధర్మాన్ని అనుసరించాలని ఓంకార నంద పీఠాధిపతులు, ఓంకార నంద భారతీస్వామి అన్నారు. స్థానిక వివేకవర్ధని జూనియర్ కళాశాలలో ఆదివారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓంకార నంద పీఠాధిపతులు, ఓంకార నంద భారతీస్వామి మాట్లాడుతూ పిల్లలు కూడా హిందూ ధర్మాన్ని అనుసరించేలా చెప్పాలన్నారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ్ బాల రంగయ్య మాట్లాడుతూ హిందూమత ఉనికిని కాపాడుకోవడానికి 1925లో ఆర్ఎస్ఎస్ ఏర్పడిందన్నారు. సైన్స్‌కు, హిందూమతంలో ఉన్న ఆచారాలకు చాలా దగ్గర సంబంధాలు ఉన్నాయని అన్నారు. మొదటిసారి ఏకకణ జీవి నుండి బహుకణ జీవిగా అభివృద్ధి చెందిన వారికి, అలా అభిరుచిందన జీవరాసులను, సముద్ర, బూచర జీవరాసుల గురించి వివరిస్తూ మహావిష్ణువు దగ్గర నుండి శ్రీరాముడి వరకు, మన వేదాలలో దాగి ఉన్న, సైన్సును ప్రజలకు క్లుప్తంగా వివరించారు. లెక్చరర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ హిందూమతంలో ఐక్యత మరింత మెరుగుపడే విధంగా ప్రతి హిందువు తోడ్పాటు ఉండాలన్నారు. ఈ సమావేశానికి ఇంత తక్కువగా హిందువులు రావడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే మతాల సమావేశానికైతే ఆ మతాలను అనుసరించేవారు ఎంత క్రమశిక్షణగా అనుసరిస్తారో ప్రతి ఒక్కరికి తెలుసని వాపోయారు. హిందూ మతాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్క హిందువు బాధ్యత అని అన్నారు. భారత దేశ సార్వభౌమ అభ్యున్నతిని కాపాడుకోవడానికి సహకరించాలని ఆయన అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు నరసింహులు మాట్లాడుతూ హిందూ మతంలో సాంప్రదాయాలతో పాటు, సైన్స్ కూడా దాగి ఉందని, వాటిని మిగతా ప్రపంచం ఇప్పుడిప్పుడే గుర్తిస్తుందని అన్నారు. నాగరితతో పాటు సైన్స్ కూడా ఉందని ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు కెవి సుబ్బారెడ్డి, సువిధ పాఠశాల, ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బు, ఉపాధ్యాయురాలు మునిరోజ తదితరులు పాల్గొన్నారు. సువిధ పాఠశాల ( తేజస్విని భరతనాట్యం ఇనిస్ట్యూట్) బోధిని తేజస్విని ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన మహాగణపతి, శివతాండవం, నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది


ముద్దనూరులో జరిగిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న హిందూ బంధువులు







ముద్దనూరులో జరిగిన హిందూ సమ్మేళనంలో చిన్నారుల నృత్య ప్రదర్శన. చిన్నారులతో అతిథులు

# వందల సంవత్సరాల బానిస బతుకులకు హిందువుల అనైక్యతే కారణం

**అఖిలభారత సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్..**
**ఘనంగా హిందూ సమ్మేళనం ..**

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 4:**
భారతదేశంలో వందల సంవత్సరాల బానిస బతుకులకు హిందువుల అనైక్యతే కారణమని అఖిలభారత సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. ఆర్ఎస్ఎస్ సంస్థను స్థాపించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నగరంలోని సాయి నగర్ బస్తీ గీతా మందిరంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో అప్పల ప్రసాద్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని వీడనాడి పరాయి ధర్మం వైపు పరుగులు పెడుతున్నారన్నారు. మాతృభూమి గౌరవమే తన పౌరషంగా, మాతృభూమి రక్షణే తన శ్వాసగా భావించే రాముడు, కృష్ణుడు, ఛత్రపతి శివాజీ లాంటి కుమారులకు జన ఇవ్వాలని మాతృమూర్తులను కోరారు . సంప్రదాయం సంస్కృతులు మరవకూడదనే, భారతదేశం హిందూ ధర్మానికి మూలమని నమ్మి పనిచేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ పేతాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టిసిఎస్ సుమన్ , నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ఎస్ నిర్మల మురళి, ఆధ్యాత్మికవేత బ్రహ్మశ్రీ బాబురావు స్వామి హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసత్యం నిత్యమైనదే ధర్మమని భగవద్గీతలో ఉందని, దైవాన్ని చేరేందుకు భజనలు , కీర్తనలు ధ్యానయోగం, కర్మయోగం ఉపనిషత్తులు తదితర అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థను నిర్మించడంలో మాతృమూర్తి పాత్ర ప్రముఖమైందన్నారు. శక్తివంతమైనదని ప్రస్తావించారు. బలమైన దేశానికి బలమైన కుటుంబం మూల స్తంభం అని గుర్తు చేస్తారు. ఈ సందర్భంగా పురపాలక శానిటేషన్ కార్మికులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు హిమకర్, రాజగోపాల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






హిందూ సమ్మోళనంలో పాల్గొన్న వక్తలు. హిందూ బంధువులు







చిన్నారులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన దృశ్యం


రామ్మోహన్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి

# అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

**మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి నివాళులు..**

**అట్లూరు (తెలుగోడు), జనవరి 4:**
అట్లూరు మండలం కొండూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త రామ్మోహన్‌కు అట్లూరు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల.అమర్నాథ్ రెడ్డి ఆదివారం సాయంత్రం నివాళులు అర్పించారు. కొండూరు గ్రామం ఎస్సీ కాలనీ చెందిన రామ్మోహన్ గత మూడు నెలల నుంచి షుగర్ వ్యాధితో బాధపడుతూ కడప రిమ్స్ లో చికిత్స అనంతరం గ్రామంలోని ఇంటిదగ్గర అనారోగ్యంతో మృతి చెందగా మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి హుటాహుటిన కొండూరు గ్రామానికి చేరుకొని రామ్మోహన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం రామ్మోహన్ అని మంచి కార్యకర్తను కోల్పోయానని కొనియాడారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల .నందగోపాల్ రెడ్డి రామ్మోహన్ కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అమర్నాథ్ రెడ్డి వెంట వీఆర్వో చంద్ర, బురి రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సుబ్బనారాయణ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తూన్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

# సుబ్బనారాయణకు నివాళులు

**మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి..**

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 4:**
దువ్వూరు మండలం కానగూడూరు ఎంపీటీసీ సోదరుని కుమారుడు సుబ్బనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. మరణం చెందడం పట్ల మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ శెట్టిపల్లె రఘురామి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ?ఈరోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అక్కడ సుబ్బనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని, పార్టీ పరంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. ?ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కానాల జయాచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, నాయకులు సానేపల్లె కిరణ్ రెడ్డి, కామనూరు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



కొండూరులో జరిగిన హిందూ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న వక్తలు

# హైందవ సమాజాన్ని బలహీనపరిచేందుకు అనాదిగా విభజించి కుట్ర

**ఘనంగా హిందూ సమ్మేళనం ..**

**అట్లూరు (తెలుగోడు)జనవరి 4:**
హైందవ సమాజాన్ని బలహీనపరిచేందుకు వారిని విభజించి కుట్ర పన్నారని వక్తలు అన్నారు. హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో మండలంలోని కొండూరు గ్రామం ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో హిందూ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విభజన కొనసాగడం వల్ల హిందువులు ఇప్పటికే బలహీనపడ్డారని భవిష్యత్తులో మరింత దారుణంగా పరిస్థితి మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇందుకోసం హిందువులందరినీ జాగృత పరుస్తూ అన్ని ప్రాంతాల్లో సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హైందవ మతాన్ని బలహీనపరిచేందుకు శతాబ్దాలుగా సాగిన పాలకుల దుశ్చర్యలను ఖండించారు. కులాల పేరిట హిందూ ధర్మాన్ని సంస్కృతిని విచ్ఛిన్నం చేసే శక్తుల పట్ల జాగృత వహించాలని వారు పిలుపునిచ్చారు. హిందూ సంస్కృతి ధర్మం ద్వారా సమాజాన్ని చైతన్యపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఆర్ఎస్ఎస్ 100 వసంవత్సరంలో ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని ప్రాంతాల్లో ఈ హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. హిందువులంతా ఐక్యంగా సంస్కృతిపై జరుగుతును దాడిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జయ కృష్ణారెడ్డి , రాజశేఖర్ రెడ్డి, అన్నపరెడ్డి అశోక్ రెడ్డి, కంభం నాగేందర్ రెడ్డి, కాకర్ల రవిచంద్ర రెడ్డి ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, బోవిల్ల. విష్ణువర్ధన్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, పాలకొండు. రాజగోపాల్ రెడ్డి, ఆంజనేయులు, ఎలక్ట్రీషియన్ నాగిరెడ్డి, చౌటపల్లి తిరుపాల్ , అట్లూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కొండూరులో జరిగిన హిందూ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న వక్తలు

# వెంగమాంబ ఆరోపణలో నిజం లేదు

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అసత్య ఆరోపణలు..**
**టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష..**



**ఉదయగిరి/కొండాపురం(తెలుగోడు), జనవరి 4:** వెంగమాంబ ఆరోపణలో నిజం లేదని, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, నియోజకవర్గం టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై వచ్చిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఆయన నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపుగా నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మహిళలతో అధికారులతో అందరితో మమేకమై అందరిని ఎంతో గౌరవంగా ముఖ్యంగా మహిళలు విషయంలో ప్రజలు మహిళా నేతలు మహిళా అధికారులు ఎవరు కలిసిన ఆయన ఎంతో గౌరవంగా మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి ఒక్క ఆడబిడ్డను అమ్మ తల్లి అని సంబోధిస్తూ ఎంతో గౌరవంగా వారి సమస్యలను తెలుసుకొని మొదటి ప్రాధాన్యత గానే పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఈ ప్రాంతంలో చదువుకొని విదేశాలకు వెళ్లి స్థిరపడి సొంత ప్రాంత ప్రజలు అనేక కుటుంబాలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం సొంత ప్రాంతంలో ప్రజలకు సేవ చేసి వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచి మంచి జీవితాన్ని ఈ ప్రాంత ప్రజలకు కుటుంబాలకు అందించాలని లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి, ఎన్నో ఆర్గనైజేషన్లో వివిధ హోదాల్లో పని చేసినటువంటి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మహిళలను కించపరుస్తారు అని వెంగమాంబ చెప్పడం అబద్ధమని ఇది నియోజకవర్గ ప్రజలు ఎవరు నమ్మరని గుర్తు చేశారు. కొంతమంది వెంగమాంబ ను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతిష్టను దిగజార్చాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఒక ఇంటి ఆడబిడ్డ పై ప్రజలలో సమాజంలో నిలబెట్టకూడదు అనే ఉద్దేశంతోనే అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు మహిళల గౌరవాన్ని కించపరచకూడదు అనే ఉద్దేశంతోనే ఓపికతో ఉన్నారని ఆ విషయం విలేకరుల సమావేశం ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేయడం జరిగిందని తెలిపారు .ఇప్పటికైనా వెంగమాంబ చెప్పుడు మాటలు వినకుండా వాస్తవం గ్రహించి నిన్ను అడ్డం పెట్టుకొని చేయాలనుకుంటున్నా కుట్రను గుర్తించి వాస్తవం గ్రహించి వారి వలన బలి పశువు కావద్దని కోరారు. అంతేకాకుండా సమాజంలో మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మహిళలకు గౌరవం కల్పించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్త నుంచి నాయకులు మహిళా నేతలకు ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరికి అధినాయకత్వం శిక్షణా తరగతులు ఇప్పించి ప్రజలతో ఏ విధంగా మమేకం అవ్వాలి ప్రజలకు ఎటువంటి విలువలు ఇవ్వాలి అని నేర్పించే క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అటువంటి క్రమశిక్షణ గల శాసనసభ్యులు కాకర్ల సురేష్ అమెరికాలో ఎంతో గొప్ప జీవితాన్ని వదులుకొని నియోజకవర్గంలో ప్రజల కష్టపడుతున్న కష్టాలను గుర్తించి ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు గ్రామ గ్రామాన తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఉదయగిరి రూప రేఖలు మార్చాలని దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని అటువంటి వ్యక్తిపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై వస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ వేమిరెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ యువనేత మార్నేని రామకృష్ణ

# ఎంపీ వేమిరెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తెలుగుదేశం పార్టీ యువనేత మార్నేని రామకృష్ణ**

**ఉదయగిరి/వరికుంటపాడు (తెలుగోడు), జనవరి 4:** వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత, మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మార్నేని రామకృష్ణ ఆదివారం నాడు నెల్లూరు పట్టణంలోని ఎంపీ వేమిరెడ్డి నివాసంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రాష్ట్రీయ శైక్షక మహాసంగ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**విజయవాడ (తెలుగోడు), జనవరి 4:** అఖిల భారత రాష్ట్రీయ శైక్షక మహాసంగ్(ఎ.బి.ఆర్.ఎస్.ఎం.) 2026 సంవత్సరం క్యాలెండర్‌ను మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఆదివారం సాయంత్రం విజయవాడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ.బి.ఆర్.ఎస్.ఎం. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ప్రొఫెసర్ రామిరెడ్డి, కార్యదర్శి ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, ఈసీ సభ్యులు

# తెలంగాణ సీఎంతో చంద్రబాబు ఒప్పందం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం...

**జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి..**



**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 4:** రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు తనపై గౌరవంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిపివేశారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తెలిపారని, ఈ ఒప్పందం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షులు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ నుంచి ఎనిమిది సార్లు ప్రాతినిధ్యం వహించి, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. రాయలసీమ ప్రజల నీటి కష్టాలు తీర్చేందుకు 1985లో అప్పటి ప్రతిపక్ష నాయకుడు, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మైసూరా రెడ్డి, దివాకర్ రెడ్డి, గంగుల ప్రతాపరెడ్డి, వులికుంటప్ప, కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరులు లేపాక్ష నుంచి పోతిరెడ్డిపాడు వరకు పాదయాత్ర చేశారు అన్నారు. రాయలసీమ ప్రాంతానికి త్రాగు, సాగునీరు అందజేసి కరువు తీర్చాలనీ శ్రమించిన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. అప్పట్లో అధికారంలోకి వచ్చిన నందమూరి తారక రామారావు హంద్రీనీవాకు శంకుస్థాపన చేసినప్పటికీ ఆ తర్వాత సీఎం పదవిలో కూర్చున్న చంద్రబాబు నాయుడు మూడుసార్లు శిలాఫలకాల కు మాత్రం కొబ్బరికాయలు కొట్టారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా కాలువ పనులు సుమారు 70శాతం పూర్తి చేసారన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా రూపకల్పన చేసే దిశగా నిర్ణయం తీసుకుంటున్న సమయంలో కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల ఈ ప్రాజెక్టు పనులకు ఆటంకం కలిగిందన్నారు. కాగా రాయలసీమకు నదీ జలాల కేటాయింపులపై తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబించి రాయలసీమకు తీరని ద్రోహం చేసినవారుగా మిగిలిపోయారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలోని మంత్రులు, రాయలసీమకు చెందిన ఎమ్మెల్యేలు రాయలసీమకు త్రాగు, చాగు నీటిని అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కోసం గతంలో నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యుడు బొజ్జ వెంకటరెడ్డి కుమారుడు, బొజ్జ దశరథరామిరెడ్డి రాయలసీమ జలసాధన సమితి అనే సంస్థను నెలకొల్పి రాయలసీమ వ్యాప్తంగా ఎన్నో సభలు సమావేశాలు నిర్వహించి ఈ ప్రాజెక్టును పూర్తి చేయవలసిందిగా అప్పట్లో ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో చర్చించడం కొట్టి పారేసే విషయం కాదన్నారు. స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మీ భూమి.. మీ హక్కు...

**ప్రభుత్వ విధానం విజయవంతం..**
**మంత్రి ఆనంరామనారాయణరెడ్డి..**



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి అనం

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 4:** తాను నమ్ముకున్న భూమి తనదే అనే ధైర్యాన్ని ప్రతి రైతుకు కల్పిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామంలో "మీ భూమి ఉ మీ హక్కు" నినాదంతో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గత ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు చట్టబద్ధత లేనివని, అవి ఇంట్లో ఉంటే అరిష్టమని వ్యాఖ్యానించిన మంత్రి, వాటిని తిరిగి ఇచ్చేయాలని రైతులను కోరారు. ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్, భద్రతా ప్రమాణాలతో ప్రస్తుతం అందిస్తున్న పాస్ పుస్తకాలు పూర్తిగా చట్టబద్ధమైనవని తెలిపారు.

కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూయజమానికి సంబంధించిన పూర్తి వివరాలు తక్షణమే కనిపిస్తాయని, వీటిలో ఎలాంటి మార్పులైనా డేటా సెంటర్ ద్వారా మాత్రమే చేయగలమని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పు జరిగినా వెంటనే సరిదిద్దుతామని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం ఎన్నికలకు మూడు నెలల ముందు 35 లక్షల మంది రైతుల పాస్ పుస్తకాలను మార్చిందని, కోటి మంది రైతుల భూ హక్కులను గందరగోళానికి గురిచేసిందని విమర్శించారు. రీసర్వే పేరుతో హద్దురాళ్లపై కూడా గత సీఎం బొమ్మలు ముద్రించి రూ.650 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

నెల్లూరు జిల్లాలో 235 గ్రామాల్లో 1.05 లక్షల మందికి పైగా రైతులకు గత సీఎం బొమ్మతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేయగా, ఆత్మకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 13 గ్రామాల్లో 5,486 పాస్ పుస్తకాలు పంపిణీ చేశారని తెలిపారు. వీటి స్థానంలో ప్రస్తుతం ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు.



మంత్రి ఆనంకు స్వాగతం పలుకుతున్న నాయకులు

విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశామని మంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూఅప్ చార్జీలను వసూలు చేసిందని, ఇక నుంచి ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వం ఏడాదికి రూ.4,497 కోట్లను భరిస్తుందని తెలిపారు. తిరుపతి రీజియన్ పరిధిలో రూ.1,551.69 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం అన్నారెడ్డిపాలెం, చేజర్ల మండలం పెరుమాళ్లపాడుకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేశామని తెలిపారు.

పెరుమాళ్లపాడులోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు చేసి, శుభ ముహూర్తంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షళన చేసి రైతులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రామరాజ్య స్థాపన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలపనేని నర్సమ్మ, ఆర్డీవో పావని, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్గించేందుకు వైసిపి కుట్ర

**అప్రతిష్ట పాలు చేసేందుకు**
**అధికారపక్షంలోనే ప్రతిపక్షంగా**
**తయారైన నేతలు..**
**అందులో భాగమే వెంగమాంబ వీడియో..**
**దీని వెనక ఉన్న నాటకదారులను,**
**సూత్రధారులను, తేలుస్తా..**
**అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా..**
**చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు..**
**ఆడపడుచులంటే అపూర్వ గౌరవం..**
**చులకన చేసేందుకే కుట్ర..**
**ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..**



మాట్లాడుతున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్

**ఉదయగిరి(తెలుగోడు), జనవరి 4:** శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా వైసిపి కుట్ర చేస్తోందని ఆ కుట్రను ప్రభుత్వం తిప్పి కొట్టి, విఘాతం కల్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించి, అందులో చలి కాసుకోవాలని వైసిపి నాయకులు యూట్యూబ్ ఛానల్స్‌ను ,రౌడీ మూకలను ఉసిగొల్పుతోందని, అందుకు ఈ మధ్య జరిగిన సంఘటనలే నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా ఉదయగిరికి ఒక ఘన చరిత్ర ఉందని అలాంటి చరిత్ర కలిగిన ఉదయగిరి ఎమ్మెల్యే కావడం నా అదృష్టమని తెలిపారు. ఎంతో మంది రైతాంగం తో కూడుకొని కలిసిమెలిసి ఐకమత్యంగా, ప్రశాంతంగా ఉండే ఉదయగిరిలో కల్లోలం సృష్టించి చలికాచుకోవాలని, అక్కడ పాలన చేస్తున్న నన్ను అప్రతిష్ట పాలు చేయాలని, అధికారపక్షంలోనే కొంత మంది నాయకులు పతిపక్షంగా తయారై నాపై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాటన్నిటిని ఎదుర్కొంటున్న నన్ను చూసి ఓర్వలేక ఆడపడుచులను అడ్డం పెట్టుకొని నిందలు వేయాలని చూస్తున్నారన్నారు. నేనేంటో నా కుటుంబానికి నియోజకవర్గ ప్రజలకు తెలుసునని ఆకాశంపై ఉమ్ము వేస్తే తిరిగి పైన పడుతుందని తెలుసుకోవాలన్నారు. నాపైన నిరాధారమైన ఆరోపణలు చేసిన వెంగమాంబ, సెప్టెంబర్ నెలలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామానికి వెళ్లిన క్రమంలో, అక్కడ పలకరించి, పరిచయమైందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పై ,నా పై హర్షనీయంగా మాట్లాడిందన్నారు. ఆమె ఆహాభావాలను గమనించిన నేను అభినందించానన్నారు. ఈ క్రమంలో పార్టీకి ప్రజలకు సేవ చేయాలని ఉందని తెలపడంతో, ఆమె సేవలను అంగనవాడి పిల్లలకు అందించాలని తెలిపాను అన్నారు. మూడు రోజులు పాటు తిరిగి అంగనవాడి డేటా కార్యాలయంలో ఇచ్చిందన్నారు. విజయవాడలో ఆమెను ఉపయోగించి కుట్రకు ప్రయత్నం చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మంచి చేయాలనుకోవడం కూడా, తప్పైందని, ఇలా జరుగుతుంది అనుకోలేదన్నారు. ఆడపడుచు విషయం కాబట్టి, అక్కడితో వదిలి వేశానని తెలిపారు. ఇలాంటి కుట్రలకు భయపడేది లేదని, దీని వెనుక ఎవరు ఉండేది, తెలుస్తానని, నా దగ్గర కూడా ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. మీడియా ప్రతినిధులు కూడా జరిగిన విషయాన్ని క్షణ్ణంగా తెలుసుకుని ప్రచారం చేయాలన్నారు. అడ్డ దిడ్డంగా, ఇష్టం వచ్చినట్లు రాతలు రాస్తే చూస్తూ ఊరుకోబోను అని, అటువంటి వారిపై చట్టపరంగా వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ పొన్నబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు, చేజర్ల మల్లికార్జున, మద్దసాని వెంకటేశ్వర్లు, సోమశిల ప్రాజెక్టు ఉపాధ్యక్షులు మధుమోహన్ రెడ్డి, మండల కన్వీనర్లు, సిహెచ్ బయన్న, చంద్ర మధుసూదన్ రావు, తిరుమలరెడ్డి, చంద్రబాబు నాయుడు రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, వెంగప నాయుడు, మహిళా నేతలు టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష, రాష్ట్ర గిరిజన అభివృద్ధి డైరెక్టర్ ఆవుల అరుణ, మాజీ జడ్పిటిసి కలివేల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్. టిడిపి నేతలు

# పి బ్యాడిగెరలో కార్డెన్ సెర్చ్

**ఎస్సై శోభారాణి..**



గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ శోభారాణి

**అగళి (తెలుగోడు) జనవరి 4 :** మండల పరిధిలోని పి బ్యాడిగెరా గ్రామంలో ఆదివారం ఎస్సై శోభారాణి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ, గ్రామ ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని అసాంఘిక కార్యక్రమాలపై పలు సూచనలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపులు గుట్కా, మట్కా నిర్వహిస్తారన్నటువంటి అనుమానితులైన ఇండ్లను కూడా తనిఖీ చేయించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఫోక్సో కేసు మహిళలు చిన్నారులు వృద్ధుల రక్షణ సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు ఇసుక అక్రమ రవాణా శాంతి భద్రతల వంటి తదితర అంశాలను కూడా వివరించారు. పేకాట వంటి స్థావరాలను నిర్వహించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శోభారాణి వెంట ఏఎస్ఐలు బషీర్ శ్రీరాములు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై శోభారాణి, ఏఎస్ఐ బషీర్



నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగ సంఘం కార్యదర్శిగా ఎన్నికైన ఏపీవో మంజునాథ్

# వాల్మీకి ఉద్యోగ సంఘం కార్యదర్శిగా ఏపీవో మంజునాథ్ ఎంపిక

**అగళి (తెలుగోడు) జనవరి 4 :** మడకశిర తాలూకా వాల్మీకి ఉద్యోగ సంఘం కార్యదర్శిగా అగళి మండలం లో ఎంజి ఎన్ ఆర్ ఈజీఎస్ ఏపీవో గా విధులు నిర్వహిస్తున్న ఎల్ మంజునాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రహదారులు మరియు భవనముల శాఖ విశ్రాంతి భవనము నందు వాల్మీకి ఉద్యోగస్తులు అందరూ కలిసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన వాల్మీకి ఉద్యోగ సంఘం కార్యదర్శి మంజునాథ్ ను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులను సన్మానించిన దృశ్యం

# జగన్‌ది వినాశనం.. చంద్రబాబుది విజన్

**ఎమ్మెల్యే సునీత..**

**రామగిరి (తెలుగోడు), జనవరి 4:** జగన్ రెడ్డిది విధ్వంసకర పాలన అయితే.. ముఖ్యమంత్రి చంద్రబాబుది విజనరీ పాలన అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు విద్యుత్ వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలే నిదర్శనమన్నారు. తాజాగా ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జిల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ప్రభుత్వం మాది అన్నారు. 2019లో జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకరం రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ అలా చేయకపోగా.. విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపారన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్ణయాలతో విద్యుత్ కొనుగోలు చేసి.. వారి జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇలాంటి మూర?పు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల
కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు స్పష్టమైన హామీ ఇచ్చారని.. తాము విద్యుత్ ఛార్జీలు పెంచమని..అలాగే తగ్గిస్తామని కూడా చెప్పారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థకు మళ్లీ జీవం పోశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. తాజాగా 2019-2024 మధ్య కాలానికి సంబంధించి రూ. 4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా.. ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

# సీనియర్ నాయకుని సిత్రాలు!

*ఆయన 16 ఏళ్లు ముఖ్యమంత్రి. 40 ఏళ్ల ఇండస్ట్రీ,ఆయనే చంద్రబాబు. పక్కరాష్ట్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్పిటిసి మంచి నేరుగా ముఖ్యమంత్రి.ఎటువంటి అనుభవం లేని జూనియర్ నాయకుడు. రాయలసీమకు జీవనాడి అయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని సీనియర్‌ను అడిగితే, ఆయన మీద గౌరవంతో ఆపేశాడట. ఇది గౌరవమో లేక ఓటుకు నోటు అనుబంధమో తెలియదు కానీ సీనియర్ నాయకుడు ఆ పథకాన్ని ఆపేసాడు. ఇది నేను సాధించిన విజయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో చెబితే సీనియర్ నాయకుడు నోరు మెదపడు. దీనిని బట్టి చంద్రబాబు రాయలసీమకు మరణ శాసనం చేసిన రాయలసీమ ద్రోహి అని తేటతెల్లమయింది. జగన్ మీద కోపంతో గురుశిష్యులు వైసీపీ ప్రభుత్వం 7 వేల కోట్ల రూపాయలను వెచ్చించి, రోజుకు మూడు టీఎంసీల నీటిని పంపింగ్ చేసే సామర్థ్యంతో పనులు ప్రారంభించిన,రాయలసీమ ప్రాంతానికి ప్రాణాధారమైన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్దాక్షిణ్యంగా ఆపేశారు. తలపై కర్ణాటక, డొక్కలో తెలంగాణ దొంగ నీటి పోట్లను కేంద్రం దగ్గర చూపించి ప్రాజెక్టుల నిర్మాణాలకు అనుమతులు పొందుతుంటే సీనియర్ నాయకుడు పిడతలు వాయిస్తున్న సిత్రాలు చూడతరమా?*



*ఇది మాత్రమే కాదు గాలేరు-నగరి ని హంద్రీ-నీవా కు అనుసంధానం చేసే పథకానికి వైసీపీ ప్రభుత్వం మూడు వేల కోట్ల రూపాయలు టెండర్లు వేసి, 1500 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది అలాగే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను 44వేల క్యూసెక్కుల నుండి 80వేల క్యూసెక్కులకు పెంచే పథకం,5వేల కోట్లు ఖర్చు పెడితే నాలుగు జిల్లాల పరిధిలో లిగ్రావిటీ పై ఐదు లక్షల ఎకరాలకు సాగు నీరు ఐదు లక్షల మంది జనాభా కు త్రాగునీరు అందించగల ఉమ్మడి ప్రకాశం జిల్లా వరప్రదాయని,సహజ సిద్ధమై,ప్రకృతి ప్రసాదించిన వెలుగొండ ప్రాజెక్టు పనులను కూడా మూలన పడేసి,అమరావతి భజన చేస్తున్న అపర దేవేంద్రుడు ఈ సీనియర్.*

**- కేవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక,**
**అనంతపురం.**



# ఐసీయూలో స్టార్ డైరెక్టర్ భారతీ రాజా



1977లో విడుదలైన c16 వైయతినిలేc సినిమాతో భారతీ రాజా దర్శకుడిగా అరంగేట్రం చేశారు. ఈ సినిమా తమిళ సినిమాకు కొత్త యుగాన్ని తెచ్చిపెట్టింది. కమల్ హాసన్, రజనీకాంత్‌లకు ఈ సినిమా కెరీర్ టర్నింగ్ పాయింట్‌గా మారింది.అయితే గత మార్చిలో భారతీరాజా ఏకైక కుమారుడు, నటుడు, దర్శకుడు మనోజ్ భారతీరాజా ఆకస్మిక మరణం ఆయనను తీవ్ర దుఃఖానికి గురిచేసింది. ఆ బాధ నుండి కోలుకోవడానికి మలేషియాలోని కుమార్తె ఇంట్లో కొన్ని నెలలు విశ్రాంతి తీసుకున్నారు. ఆపై చెన్నైకి తిరిగి వచ్చారు. కానీ ఇప్పుడు అనూహ్యంగా 80 ఏళ్లు దాటిన భారతీరాజా అనారోగ్యం కారణంగా చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరడమ్ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారింది. భారతీ రాజా గత వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతున్నట్టు తెలుస్తోంది. కానీ ప్రస్తుతం ఆయన క్షమంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనవసరమైన వదంతులను నమ్మవద్దని అభిమానులకు విజ్ఞప్తి చేశాయి. దీంతో ఆయన ఆరోగ్యంగా ఉండాలని.. త్వరగా డిశ్చార్జ్ అవ్వాలని కోరుకుంటూ పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. అభిమానులు సైతం ఆయన ఆరోగ్యం గురించి నెట్టింట పోస్ట్స్ పెడుతూ చర్చ జరుపుతున్నారు.మరోవైపు దర్శకుడిగా మాత్రమే కాకుండా, కొత్త నటులను పరిచయం చేయడంలోనూ భారతీ రాజా కీలక పాత్ర పోషించారు. కమల్ హాసన్, రజనీకాంత్, సత్యరాజ్, భాగ్యరాజ్, రాధిక, రేవతి వంటి పలువురు నటులు ఆయన సినిమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. cకిజక్కే పోగుమ్ రైలుc, cసిగప్పు రోషక్కల్c, cకాదల్ ఓవియంc, cఅలైగళ్ ఓయ్వదిల్లైc, cముధల్ మరియాద్రైc, cవేదం పుదిథుc, cతాజ్ మహల్c వంటి సినిమాలు ఆయనకు మంచి హిట్స్ ఇచ్చాయి.కాగా కాలక్రమేణా భారతీ రాజా నటుడిగా కూడా తన ప్రతిభను చూపించారు. ముఖ్యంగా తండ్రి పాత్రలు, సీనియర్ క్యారెక్టర్లలో ఆయన నటన ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంది. వయసు పెరిగినా ఆయన నటనలోని సహజత్వం మాత్రం తగ్గలేదు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో భారతీ రాజా అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. జీవితకాల సాఫల్య పురస్కారాలతో పాటు, తమిళ సినిమా పరిశ్రమ నుంచి వచ్చిన గౌరవాలు ఆయన సేవలకు నిదర్శనంగా నిలిచాయి.

# జన నాయకుడు రీమేకా..?



రీమేక్ సినిమాల గురించి ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక భాషలో హిట్ అయిన సినిమాలను తమ నేటివిటీకి తగ్గట్లు మార్చుకొని వేరే భాషలో హీరోలు రీమేక్ చేస్తారు. కొంతమంది సినిమాను మొత్తం కాపీ పేస్ట్ చేస్తారు. ఇంకొంతమంది ఆ సినిమాలోని లైన్ ని మాత్రమే తీసుకొని.. వారికి నచ్చినట్లు తీస్తారు. కొన్నిసార్లు ఒరిజినల్స్ హిట్ అవుతాయి.. మరికొన్నిసార్లు రీమేక్స్ హిట్ అవుతాయి. అయితే రీమేక్ అంటే కేవలం కథతో మాత్రమే పోల్చరు. స్టార్ హీరోలు రీమేక్ చేస్తే వారి నటన, ఇంటెన్సిటీ.. మరో హీరో మ్యాచ్ చేశాడా.. ? లేదా అనేది కూడా చూస్తారు. ఇప్పుడు అలాంటి పోలికనే నందమూరి బాలకృష్ణ, దళపతి విజయ్ మధ్య వచ్చింది.కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన చివరి చిత్రం జన నాయకుడు. హెచ్ వినోత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పూజా హెగ్డే, మమితా బైజు హీరోయిన్స్ గా నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్ గా కనిపిస్తున్నాడు. ఎప్పటి నుంచో ఈ సినిమా.. తెలుగులో నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాకు రీమేక్ అని వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటివరకు మేకర్స్ మాత్రం ఇది అధికారిక రీమేక్ అని చెప్పకపోవడంతో ఫ్యాన్స్ అందరూ సైలెంట్ గా ఉన్నారు. అయితే నిన్న ఎప్పుడైతే ట్రైలర్ వచ్చిందో అప్పటి నుంచి జన నాయకుడు కన్ఫర్మ్ భగవంత్ కేసరి రీమేక్ అని తేల్చి చెప్పేస్తున్నారు.జన నాయకుడు ట్రైలర్ సగం వరకు భగవంత్ కేసరి సినిమాను మక్కీకి మక్కి దింపేసారు. డైలాగ్స్, ఫైట్స్.. సాంగ్స్ ఇలా ప్రతిదీ రీమేక్ అని తెలుస్తుంది. ఇక మధ్యలో బాబీ డియోల్ దిగాకా కథ మారినట్లు తెలుస్తోంది. మమితా భయపడడానికి.. విలన్ కి ఏదో సంబంధం ఉందని, అదేంటో తెల్సితే దేశాన్ని కాపాడొచ్చని విజయ్ చెప్పడంతో ఈ సినిమాలోని కథను కొద్దిగా మార్చినట్లు తెలుస్తోంది. కథ గురించి పక్కన పెడితే.. భగవంత్ కేసరిలో ఉన్న ఎమోషన్స్, ఇంటెన్సిటీ జన నాయకుడు లేదు అని నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు.భగవంత్ కేసరిలో తండ్రి– కూతుళ్ళ మధ్య ఉండే బాండింగ్, ఎమోషన్ అంతా చాలా న్యాచురల్ గా ఉంటుంది. ఈ సినిమాలో ఎక్కడా బాలయ్య ఇంటెన్సిటీ తగ్గలేదు. హుందాగా ప్రతి తండ్రి ఎలా ఉంటాడో అలాగే కనిపిస్తాడు. ఆ లుక్ కానీ, సెటిల్డ్ యాక్టింగ్ కానీ.. విలన్స్ కి వార్నింగ్ ఇచ్చే విధానం కానీ, నెక్స్ట్ లెవెల్ ఉంటుంది. అయితే ఇది జన నాయకుడులో కనిపించలేదని తెలుగు ప్రేక్షకులు చెప్పుకొస్తున్నారు. విజయ్ నార్మల్ గా.. అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడిలానే ఇందులో కనిపించాడు. ఆ ఇంటెన్సిటీ కనిపించలేదని చెప్పుకొస్తున్నారు. కనీసం పూర్తి కథను రీమేక్ చేసినా.. బాలయ్యలా విజయ్ చేశాడా.. ? లేదా.. ? అని అభిమానులు చూసేవారేమో. ఇక్కడ అది కూడా జరగలేదు. దీంతో బాలయ్యను విజయ్ మ్యాచ్ చేయలేకపోయాడు అని పెదవి విరుస్తున్నారు. మరి సినిమా రిలీజ్ అయ్యాక విజయ్ ఎన్ని మార్కులు కొట్టేస్తాడా చూడాలి.

# సంక్రాంతి చిత్రాలపై హీరోయిన్ల ఆశలు

పలువురు హీరోయిన్లు తాము నటించిన సంక్రాంతి సినిమాలపై గంపెడాశలు పెట్టుకున్నారు. దీనికి కారణం లేకపోలేదు. ఇటు తమిళం, అటు తెలుగులో తీసిన చిత్రాలు రెండు భాషలు లేదా పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్నాయి. ఈ చిత్రాలు హిట్ అయితే తమకు పాన్ ఇండియా స్థాయిలో పేరుతో పాటు క్రేజ్ పెరుగుతుందన్నది వారి ఆశ.వారిలో పూజా హెగ్డే, నయనతార, శ్రీలీల, మమితా బైజు, మాళవికా మోహనన్ ఇలా అనేక మంది ఉన్నారు. వీరితో పాటు మరికొందరు హీరోయిన్లు నటించిన సినిమాల వివరాలను పరిశీలిస్తే, విజయ్ ‘జన నాయగన్’ మూవీలో పూజా హెగ్డే, మమితా బైజు నటించారు. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ‘పరాశక్తి’లో శ్రీలీల నటించారు. ఈ మూవీలు తమిళం, తెలుగు భాషల్లో విడుదలవుతున్నాయి.దీంతో ఈ హీరోయిన్లు విజయం కోసం ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా తెలుగులో పలువురు అగ్రహీరోల చిత్రాల్లో నటించిన నయనతార, మాళవికా మోహనన్, ఆషికా రంగనాథన్, డింపుల్ హయాతి, మీనాక్షి చౌదరి, సంయుక్త కూడా సంక్రాంతి సినిమాలు సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.